# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

సోమవారం 26, ఫిబ్రవరి 2024 | 16 పేజీలు




## నియోజకవర్గం అభివృద్ధికి రూ.145కోట్లు మంజూరు

### రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్‌బాబు



మంథని - ప్రభాతవార్త: మంథని నియోజకవర్గం ప్రజలకు తాను ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామి మేరకు వివిధ అభివృద్ధి పనుల కోసం రూ.145కోట్లు రాష్ట్ర ప్రభుత్వం ద్వార మంజూరు చేయించినట్లు మంథని ఎమ్మెల్యే రాష్ట్ర ఐటీ పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

2లో...

# కార్మికుల కష్టాలు




- లేబర్ కార్యాలయంలో అంతా మాయ
- పైసలిస్తేనే ఫైలు ముందుకు
- దరఖాస్తు చేసుకొని ఏళ్లు గడుస్తున్నా అందజేయని లేబర్ కార్డులు
- కార్యాలయం చుట్టూ తిరుగుతున్న ఫలితం శూన్యం
- ప్రమాదం జరిగితేనే కార్మికుల కార్డులు జారీ
- ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బుల్లో కొంత ఇవ్వాల్సిందే
- చోద్యం చూస్తున్న అధికారులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త : ప్రభుత్వాలు కార్మికుల సంక్షేమం కోసం లేబర్ కార్డులు అందజేసి వారు ఆకస్మికంగా మృతి చెందిన, ప్రమాదాలు జరిగినా, ఇతర అవసరాలకు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేస్తుంది. అందులో భాగంగానే కార్మికులు లేబర్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకుంటే సంబంధిత అధికారులు లేబర్ కార్డులు అందజేయాల్సి ఉంటుంది. నెలలు, సంవత్సరాలు గడిచినా, కార్మికులు లేబర్ కార్యాలయం చుట్టూ ఎన్నిసార్లు తిరిగినా కార్డులు అందజేయకపోవడంతో పాటు వారికి పైసలు ఇస్తేనే ఫైలు కదులుతుందని తెలియడంతో కార్మికులు డబ్బులు ఇవ్వలేక, లేబర్ కార్డులు పొందలేక కార్మికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కానీ సంబంధిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంతో కార్మికులు ఏమి చేయాలో తెలియక సతమతమవుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

2 లో..

## ప్రపంచంలోనే ఐదవ బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్

- శాస్త్ర విజ్ఞాన రంగంలో భారత్ ముందంజలో ఉంది
- మందిరంతో విశ్వవ్యాప్తమైన దేశకీర్తి
- అవినీతి అంతమే మోదీ లక్ష్యం
- వారసత్వ రాజకీయాలపై అలుపెరగని పోరు
- మూడవ విజయంతో అదరగొడతాం
- కేంద్ర మంత్రి పురుషోత్తం రూపాలా



2లో...

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: అయిదువందల యేళ్లుగా వివాదంలో ఉన్న అయోధ్య రామాలయ నిర్మాణాన్ని పూర్తి చేసి కోట్లాది హిందువుల మనోభావాలను కాపాడిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీకి దక్కుతుందని కేంద్ర మత్స్య, పశు సంవర్ధక, పాడి పరిశ్రమల శాఖ మంత్రి పురుషోత్తం రూపాలా అన్నారు. విజయ సంకల్ప యాత్రలో భాగంగా ఆదివారం పెద్దపల్లికి చేరుకున్న యాత్రను ఉద్దేశించి జెండా చౌరస్తాలో నిర్వహించిన సభలో ఆయన మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోనే ఐదవ బలమైన ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందని తెలిపారు.

## చెక్ డ్యాముల నిర్మాణం

# త్వరగా పూర్తి చేయాలి

2లో...



వేములవాడ, ప్రభాతవార్త: జిల్లా నీటి పారుదల శాఖ అధికారులతో ఆదివారం ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ క్యాంప్ కార్యాలయంలో రివ్యూ సమావేశం నిర్వహించారు.

- వర్షాకాలం రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలి
- కోతకు గురైన చెరువులకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలి
- ప్రభుత్వ విప్, వేములవాడ శాసన సభ్యులు ఆది శ్రీనివాస్
- ఇరిగేషన్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ప్రభుత్వ విప్

# పల్లె ప్రకృతి పై పట్టింపేది..?

కోనరావుపేట,ప్రభాతవార్త: ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పల్లె ప్రకృతి వనం కాస్త అందకుండా పోతున్నాయి. తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన పల్లె ప్రకృతి వనం అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలుస్తున్నాయి.



2 లో..

- ఎండిపోతున్న మొక్కలు
- సంరక్షించే వారే కరువయ్యారు
- నీళ్లున్నా పోసేవారేరి
- అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనం
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

# కార్మికుల కష్టాలు

మొదటి పేజి తరువాయి..

జగిత్యాల జిల్లా కేంద్రంలో కరీంనగర్ రోడ్డులోని కలెక్టర్ కార్యాలయ సముదాయంలో సహాయ కార్మిక కమీషనర్ కార్యాలయం రూమ్ నంబర్ 119లో జగిత్యాల జిల్లా భవన నిర్మాణ (లేబర్) కార్యాలయం ఉన్నది. ఈ కార్యాలయంలో జగిత్యాల డివిజన్‌లోని కార్మికులు, వడ్డెర, మేస్త్రీ, కూలీ తదితర విభాగాలలో పనిచేసే మహిళలు, పురుషులు, కార్మికులు ప్రభుత్వ నిబంధన ప్రకారం లేబర్ కార్డులకై ధరఖాస్తులు చేసుకుంటారు. నిబంధనల ప్రకారం మొదటగా ఆన్‌లైన్ సెంటర్లో ధరఖాస్తు చేసుకున్న అనంతరం ఆ రిసిప్ట తోపాటు ధరఖాస్తును లేబర్ కార్యాలయంలో సంబంధిత అధికారులకు అందజేస్తుంటారు. లేబర్ కార్యాలయంలో సంబంధిత అధికారి కార్మికులు తెచ్చిన ధరఖాస్తులు తీసుకొని తర్వాత కలవమని చెప్పుతున్నట్లు సమాచారం. మళ్లీ కార్యాలయానికి కార్మికులు కార్డుల కోసం రాగా నువ్వు సమర్పించిన ధరఖాస్తులు పూర్తిగా పేపర్లు లేవని పంచాయతీ కార్యదర్శి ధృవీకరించిన ధృవపత్రం కావాలని అంటాడు. పంచాయతీ కార్యదర్శులు నుండి కార్మికులు ధృవపత్రం తెచ్చినప్పటికీ సంబంధిత అధికారికి అందజేయగా మళ్లీ కొద్ది రోజుల తర్వాత రమ్మని తెలుపుతున్నట్లు మళ్లీ కార్మికులు కొద్ది రోజుల తర్వాత కార్యాలయానికి వెళ్లగా కార్డులు కాలేదని తెలుపడంతో తిరిగి వెళ్లిపోతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరోసారి కార్యాలయం రాగా ఆఫీసులో ఉండడం లేదని ఫోన్ చేస్తే ఫోన్ లిఫ్ట్ చేయడం లేదని పేర్కొంటున్నారు. కాగా కార్మికులు లేబర్ కార్డు పొందితే ఐదు సంవత్సరాలకు ఒకసారి రెన్యూవల్ చేయించుకోవాల్సి ఉంటుంది ఈ మధ్యకాలంలో కార్మికులు ప్రమాదవశాత్తు మృతి చెందితే ప్రభుత్వం ఆరు లక్షల 30 వేలు అందజేస్తుంది సహాజ మరణం సంభవిస్తే 1,30,000 అందజేస్తుంది. కార్మికుని కూతురు వివాహం చేస్తే ఇద్దరికీ 30 వేలు అందజేస్తుంది. అలాగే ప్రసూతి ఖర్చులు కూడా 30000 అందజేస్తుంది. ఇలా ప్రభుత్వం కార్మికులకు ఆర్థికసాయం చేయడంతో కార్మికులు లేబర్‌కార్డు పొందడానికి ఎంతో ఆసక్తితో ఉంటున్నారు. ఈ నేపథ్యంలో లేబర్ కార్డులకై ధరఖాస్తు చేసుకున్న కార్మికులు ఆ ధరఖాస్తును సంబంధిత అధికారి తీసుకొని ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఆ కార్మికునికి ఏమైనా ప్రమాదం జరిగిన, మృతి చెందిన, అప్పుడే పాత తేదిలో కార్డు జారీ చేసి ప్రభుత్వం నుండి వచ్చే ఆర్థిక సహాయాన్ని డబ్బులు కొంత మాకు ఇవ్వాలని డిమాండ్ చేసి డబ్బులు ఇస్తేనే ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులను కార్మికులకు అందజేస్తున్నట్లు కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అంతే కాకుండా లేబర్‌కార్డు ధరఖాస్తు చేసుకున్నప్పుడే కొంత డబ్బు అందిస్తేనే కార్డులు అందజేస్తున్నారని లేనిచో సంవత్సరాలు గడిచిన ఫైలు కదలడం లేదని కార్డు ఇవ్వడం లేదని కార్మికులు పేర్కొంటున్నారు. అంతే కాకుండా కార్డు పొందిన కార్మికులు ఆడపిల్ల వివాహానికి, ప్రసూతి ఖర్చులకు వచ్చే 30 వేల డబ్బులలో 3000 నుండి 5000 వరకు డబ్బులు ఇస్తేనే ధరఖాస్తు తీసుకొని పని పూర్తి చేస్తున్నారని సంబంధిత బాధిత కార్మికులు పేర్కొంటున్నారు. 2019 సంవత్సరంలో కార్మికులు కార్డులకై ధరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇప్పటికీ కార్డులు ఇవ్వలేదని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నామే తప్పా సంబంధిత అదికారులు కార్డులు ఇవ్వడం లేదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి ప్రభుత్వ నిబంధన ప్రకారం కార్మికులు కార్డులకై ధరఖాస్తు చేసుకుంటే కాలయాపన లేకుండా డబ్బులు తీసుకోకుండా కార్డులు అందజేయాలని అంతే కాకుండా కార్మికులు మృతి చెందినా, సహజ మరణం పొందినా వివాహానికి, ప్రసూతికి ప్రభుత్వం నుండి వచ్చిన డబ్బులలో సంబందిత అధికారులు ఇవ్వాలని, వచ్చిన డబ్బులలో కొంత మేరకు సంబంధిత అదికారులకు ఇస్తేనే పనులు జరుగుతున్నాయని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకొని లేబర్ కార్డులు అందజేయాలని కార్మికులు కోరుతున్నారు. ఇట్టి విషయంపై బాధిత కార్మికులు ఈనెల 19న కలెక్టర్ కార్యాలయంలో జరిగిన ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాషకు పిర్యాదు చేసినట్లు పేర్కొని, త్వరగా కార్డులు అందజేయాలని కోరినారు.

**సంవత్సరం నుండి కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాం**
**లవంగపు రాజగంగు, స్తంభంపల్లి, కార్మికురాలు**



లేబర్ కార్డుకై ధరఖాస్తు చేసి సంవత్సరం గడిచిందని, కార్డు కొరకై జగిత్యాల లేబర్ కార్యాలయంకు వెళితే పంచాయతీ కార్యదర్శి దృవపత్రం కావాలని అన్నారని, పంచాయతీ కార్యదర్శి దృవపత్రం తీసుకెళ్లినప్పటికీ లేబర్‌కార్డు మంజూరు చేయాలేదని ఇప్పటికీ 5 సార్లు కార్యాలయానికి వెళ్లానని అయిన కార్డును మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేసి త్వరగా కార్డు మంజూరు చేయాలని కోరారు.

**పంచాయతీ కార్యదర్శి దృవపత్రం తెచ్చి, ఇచ్చిన కార్డు ఇవ్వడం లేదు**
**గుండ మంజూల, పాశిగాము, కార్మికురాలు**



లేబర్ కార్డుకై ధరఖాస్తు చేసుకొని పత్రాలు సక్రమంగా లేవని అన్నారని, పంచాయతీ కార్యదర్శి దృవపత్రం తెచ్చి, ఇచ్చిన కూడా కార్డు ఇవ్వలేదని, 5 సార్లు కార్యాలయం వెళ్లానని, లేబర్ కార్డు మంజూరు కాలేదంటూ వెళ్లిపొమ్మంటున్నారని మరోసారి వెళ్లిన కార్యాలయం ఉండడం లేదని, ఫోన్ చేసినా లిఫ్ట్ చేయడం లేదని, వెంటనే కార్డు మంజూరు చేయాలని కోరుతున్నారు.

**ఎన్నో మార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా**
**లవంగం శ్రీహరి, స్తంభంపెల్లి, కూలీ**



లేబర్‌కార్డుకై ధరఖాస్తు చేసుకొని, సంవత్సరం కాలం గడిచిందని, కార్యాలయానికి వచ్చినప్పుడల్ల రేపు రా మాపు రా అంటున్నారని, గ్రామ పంచాయతీ దృవపత్రం తెమ్మాన్నారని, తెచ్చినా కూడా కార్డు ఇవ్వలేదని, వెంటనే కార్డు అందజేయాలని కోరినాడు.

**కూలీ పని వదులుకొని కార్యాలయం చుట్టూ తిరుగుతున్నాం**
**కలిపె లక్ష్మి, స్తంభంపెల్లి, కార్మికురాలు**



లేబర్‌కార్డు కావాలని, ధరఖాస్తు చేసుకొని వెళ్లగా, కార్డు కొరకై కూలీ పని వదులుకొని 5 సార్లు లేబర్ కార్యాలయంకు వచ్చినామని, రేపు మాపు రమ్మని అంటున్నారు తప్పా లేబర్ కార్డు ఇవ్వడం లేదని, దయజేసి వెంటనే లేబర్‌కార్డు అందజేయాలని కోరినారు.

**ఇప్పటి వరకు నా దృష్టికి రాలేదు**
**రాజేశ్వరమ్మ, అసిస్టెంట్ లేబర్ కమీషనర్, జగిత్యాల**

పైన పేర్కొన్న ఇట్టి విషయాలపై నా దృష్టికి ఇప్పటికీ రాలేదని, ఎవరైనా లేబర్ కార్డుకోసం ధరఖాస్తు చేసుకుంటే మీ సేవా రిసిప్ట్ తీసుకొని డైరెక్ట్‌గా నా వద్దకు వచ్చి కలవాలని, అలాగే కార్మికుని కుటుంబంలో ఎవరైనా ప్రసూతి గాని, వివాహాల సంబంధించి ప్రభుత్వ నిబంధన ప్రకారం ఆర్థిక సాయం పొందడానికి ధరఖాస్తు చేసుకుంటే లేబర్ కార్యాలయంలో ఎవరైనా ఏ రకమైన ఇబ్బందులు పెట్టినా నేరుగా నన్ను కలవాలని పేర్కొన్నారు.

# పల్లె ప్రకృతి పై పట్టింపేది..?

మొదటి పేజి తరువాయి..



మరి కొన్ని ఎండిపోయే దశకు చేరుకున్నాయి. గతంలో ప్రకృతి వనం ఏర్పాటు సమయంలో ప్రత్యేకంగా లక్షలు వెచ్చించి, బోరు మోటరు ఏర్పాటు చేయడంతో పాటు సిష్టర్న్ తయారు చేసి, ప్రతి నిత్యం మొక్కలకు నీరును అందించేవారు. కరెంట్ లేకున్నా సిష్టర్న్ ద్వారా నీటిని అందించడంతో మొక్కలన్నీ పచ్చగా, ఏపుగా పెరిగాయి. అటుగా వేళ్లె వారికి పచ్చనీ చెట్లు, పూల రంగుల మొక్కలు ఆహ్లాదాన్ని పంచేవి, కానీ కొంత కాలంగా వాటి సంరక్షణ బాధ్యతను పట్టించుకోకపోవడంతో మొక్కలన్నీ ఎండిపోవడమే కాకుండా, కొందరు అకతాయిల చేష్టల వల్ల మొక్కలన్నీ ధ్వంసం అయ్యాయి. దీంతో పల్లె ప్రకృతి కాస్త తన ఉనికిని కొల్పొయి, అందవికరంగా కనిపిస్తుంది. మరి కొన్ని మొక్కలకు చెదలకు పట్టగా, మరి కొన్ని మొక్కలకు పుట్టలుగా తయారు కావడంతో సందర్శకులు ప్రకృతి వనం వైపు రావడానికి ఇష్టపడడం లేదు. గ్రామ పంచాయతీ పాలకవర్గం ఉన్న సమయంలో పల్లె ప్రకృతి వనలం సంరక్షణ బాధ్యతలు తీసుకునేవారు, కొద్ది రోజుల క్రితం వారి పదవీ కాలం ముగియడంతో వాటిని సంరక్షణ బాధ్యతలను గ్రామ పంచాయతీ కార్యదర్శిలు చూడాల్సి ఉండగా, పట్టించుకోవడం లేదు. ప్రత్యేక పాలన కాలం రావడంతో అధికారులు మాత్రం గ్రామాల్లో నెలకొన్న సమస్యలు పట్టించుకోవడం లేదనే ఆరోపణలు మొండుగా వినిపిస్తున్నాయి. మండల కేంద్రంలో ప్రత్యేకాధికారిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి ప్రత్యేకాధికారిగా ఉన్నప్పటికి, పల్లె ప్రకృతి వనంలోని మొక్కలు అన్ని ఎండిపోవడం ఏమిటనీ స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ ప్రకృతి వనం పరిస్థితి ఇలా ఉంటే, మిగితా గ్రామాల్లో పల్లె ప్రకృతిల పరిస్థితి ఎంత దారుణంగా ఉంటుందో అర్థమవుతోంది. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి, మొక్కలు ఎండిపోకుండా సంరక్షణ చర్యలు చేపట్టి, పల్లె ప్రకృతి వనం పలువురికి ఆహ్లాదాన్ని అందించేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పర్యవరణ ప్రేమికులతో పాటు స్థానికులు కోరుతున్నారు.



# నియోజకవర్గం అభివృద్ధికి రూ.145కోట్లు మంజూరు

మొదటి పేజి తరువాయి..


మంథని ప్రాంతం వ్యాపార పరంగా మరింత అభివృద్ది చెందేవిధంగా మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం చేపట్టాలని ఈ ప్రాంత వ్యాపారస్తులు చేసిన విజ్ఞప్తుల మేరకు రాష్ట ప్రభుత్వం ద్వార రూ.125కోట్లు మంజూరు చేసిందన్నారు. అదేవిధంగా కోయ్యూర్‌నుండి రుద్రారం వరకు రూ.20కోట్ల నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు తాను ప్రతిపాదనలు పెట్టిన వెంటనే ప్రభుత్వ పరంగా మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.



# ప్రపంచంలోనే ఐదవ బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిన భారత్

మొదటి పేజి తరువాయి..

ప్రధాని నరేంద్ర మోడీ తీసుకుంటున్న సాహసోపేతమైన నిర్ణయాలతో ప్రపంచంలోనే 5వ బలమైన ఆర్థిక దేశంగా భారత్ ఎదిగిందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కుటుంబ వారసత్వ పాలన కారణంగా అంతులేని అవినీతి చోటు చేసుకుందని ఆరోపించారు. అందువల్లే దేశం వెనుకబాటుకు గురయ్యిందని గుర్తు చేశారు. వారసత్వ రాజకీయాలను మోడీ ఒంటరిగా ఎదుర్కొంటున్నారని, త్వరలోనే కాంగ్రెస్ పారేఈ్ట వారసత్వ రాజకీయాలను అంతం చేసే దిశగా విజయం మోడీ నిర్ణయాలు ఉండబోతున్నాయని ధీమా వ్యక్తం చేశారు. శాస్త్ర విజ్ఞాన రంగంలో దేశంలో దూసుకుపోతుందని, చంద మామ మీద పరిశోధనలు చేసే స్థాయికి మన శాస్త్రజ్ఞులు చేరుకున్నారని అన్నారు. మహిళలు అన్ని రంగాల్లో పెద్దపీట వేస్తున్న బిజెపికి మరోసారిఓటు వేసి, మూడవ సారి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని ఆయన పిలుపునిచ్చారు.




**ఆరు గ్యారెంటీల పేరుతో దగా చేస్తున్న కాంగ్రెస్ ...**

తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ పార్టీ ఘోరంగా మోసం చేసిందని, ఆచరణకు సాధ్యం కాని ఆరు గ్యారెంటీల పేరు చెప్పి ఎన్నికల్లో గెలుపొందిందని రూపాలా దుయ్య బట్టారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు జరిపేలా ప్రభుత్వంపై ఒత్తిడి పెడతామని భరోసా కల్పించారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే స్కాముల పార్టీగా అభివర్ణించిన ఆయన, ఒక ఎంపీ ఇంట్లో లెక్కలు తేలని 3 కోట్ల రూపాయల నగదు దొరకడం ఇందుకు నిదర్శనమని ఘాటుగా వ్యాఖ్యానించారు. రాబోయే లోక్ సభ ఎన్నికల్లో బిజెపి పార్టీ 370 స్థానాలను కైవసం చేసుకుంటుందని స్పష్టం చేశారు. జిల్లా అధ్యక్షుడు చందుపట్ల సునీల్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన విజయ సంకల్ప యాత్రలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్, చొప్పదండి మాజీ ఎమ్మెల్యే బొడిగే శోభ, పార్లమెంట్ ప్రభారి కొప్పు భాష, పార్లమెంట్ ప్రోగ్రాం సహా ఇన్‌ఛార్జి రావుల రాంనాథ్, దళిత మోర్చ జాతీయకార్యదర్శి ఎస్.కుమార్, రాష్ట్ర నాయకులు శీలారపు పర్వతాలు, అసెంబ్లీ ప్రభారీ అర్మ్యాల్ల పోచం, తంగెడ రాజేశ్వర్ రావు, దాడి సంతోష్, మేకల శ్రీనివాస్ యాదవ్, పోల్సాని సంపత్ రావు, క్యాతం వెంకట రమణ, మున్సిపల్ అధ్యక్షుడు కావేటి రాజగోపాల్, ఎర్రోళ్ల శ్రీకాంత్, ఉప్పు కిరణ్ తదితరులున్నారు.

# గాగిరెడ్డిపల్లిలో టాస్క్‌ఫోర్స్‌కు పట్టుబడ్డ నకిలీ పత్తి విత్తనాల సంచులు

## స్థానిక వ్యక్తిని నిందితుడిగా గుర్తించి కేసు నమోదు చేసినట్లు సమాచారం





**చిగురుమామిడి, ప్రభాతవార్త**

చిగురుమామిడి మండలంలోని గాగిరెడ్డిపల్లి గ్రామంలోని ఓ వ్యక్తి ఇంట్లో నకిలీ పత్తి విత్తనాల సంచులు నిల్వ చేసి ఉంచిన సమాచారాన్ని తెలుసుకున్న సిద్దిపేట జిల్లా టాస్క్‌ఫోర్స్, పోలీసులు సోదాలు నిర్వహించగా వ్యవసాయ పొలం వద్ద నకిలీ పత్తి విత్తనాల సంచులు దొరికినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రాంతంలోని రైతులకు వచ్చే సీజన్‌లో అమ్మటానికి నిలువ చేసి ఉంచిన నకిలీ పత్తి విత్తనాలను స్వాధీనం చేసుకోవాలని హుస్నాబాద్ అగ్రికల్చర్ అధికారి ఇచ్చిన ధరఖాస్తు మేరకు ఇట్టి సోదాలు నిర్వహించగా గాగిరెడ్డిపల్లి గ్రామంతో బాటు హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మహ్మదాపూర్ గ్రామంలోని ఓ వ్యక్తి ఇంట్లో కూడా నకిలీ పత్తి విత్తనాల సంచులు దొరికినట్లు టాస్క్‌ఫోర్స్ అధికారులు తెలిపారు. ఎలాంటి ప్రభుత్వ అనుమతి లేకుండా, ఎలాంటి కంపెనీ ప్యాకింగ్, లేబుల్ లేకుండా 50కేజీల బ్యాగులల్లో ఉన్న నకిలీ పత్తి విత్తనాలు ఉన్న దాదాపు 29 బ్యాగులను నిందితులు ఇద్దరు నిల్వ చేసి ఉంచిన నకిలీ పత్తి విత్తనాల సంచులను పట్టుకొని స్వాధీన పర్చుకొని వారిపై కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభించడం జరిగిందని హుస్నాబాద్ పోలీసులు తెలిపారు. ఈ సందర్భంగా టాస్క్‌ఫోర్స్ అధికారులు మాట్లాడుతూ నకిలీ విత్తనాలు, కాలం చెల్లిన విత్తనాలు, పురుగు మందులు, నకిలీ పురుగు మందులు అమ్మే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వ్యవసాయ అధికారులు సూచించిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలని, ఏ షాపులో కొనుగోలు చేసినా తప్పకుండా ఒరిజినల్ బిల్ తీసుకోవాలని వారు కోరారు.

ఏవైనా సమస్యలు తలెత్తితే రైతులు టాస్క్‌ఫోర్స్ అధికారుల 8712667447, 8712667446 నెంబర్లకు సమాచారం అందించాలని వారు కోరుతున్నారు. చిగురుమామిడి మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా నకిలీ పత్తి విత్తనాలను రైతులకు అంటగడుతున్నారా, ఎవరి అండతో ఈ దందా కొనసాగుతుంది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు ముమ్మరం చేస్తున్నట్లు సమాచారం.

# ప్రజాసమస్యలను పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం

## చెంజర్ల నుండి పచ్చునూర్ వరకు రోడ్డు విస్తరణ పనులు చేట్టాలి

## బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్

**మానకొండూర్, ప్రభాతవార్త :**

ప్రజా సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోవడంలేదని బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్ ఆరోపించారు. ఆదివారం మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో నుండి చెంజర్ల వరకు బిఎస్పి రాష్ట్ర కార్యదర్శి రంగు సంపత్‌గౌడ్ ఆధ్వర్యంలో పాదయాత్ర చేపట్టారు. ముందుగా డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ చెంజర్ల గ్రామం నుండి కొండపల్కల వైపుగా పచ్చునూర్ గ్రామం వరకు రోడ్డు అంతా గుంతలు గుంతలుగా ఏర్పడి వాహనాలలో వెళ్లే ప్రజలకు డిస్క్ ప్రాబ్లమ్స్ వస్తున్నాయిని ఆరోపించారు. బిఆర్ఎస్ పదేళ్ల పాలనలో ప్రజా సమస్యలను ఏనాడు పట్టించుకోలేదని, ప్రజలు ఎన్నికల్లో గత ప్రభుత్వానికి బుద్ధి చెప్పారన్నారు. ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన అనంతరమే రోడ్డు మరమ్మత్తులు పనులు చేపడతామని హామీ ఇచ్చి, ప్రభుత్వం ఏర్పడి నాలుగు మాసాలు అవుతున్న ప్రజా సమస్యలను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ధ్వజమెత్తారు. రోడ్డు మరమ్మత్తులతో పాటు డబల్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని, కొండపల్కల గ్రామంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలపై స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చొరవ తీసుకొని ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేయాలని కోరారు. చెంజర్ల నుండి పచ్చునూర్ వరకు రోడ్డు విస్తరణ పనులను 15రోజుల్లోపు ప్రభుత్వం చేపట్టాలని లేనియెడల పలు గ్రామాల ప్రజలతో కలిసి బిఎస్పి ఆధ్వర్యంలో చెంజర్ల ప్రధాన రహదారిపై పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యుడు దూలం తిరుపతిగౌడ్, మానకొండూర్ అసెంబ్లీ అధ్యక్షుడు బొనగిరి ప్రభాకర్, ఉపాధ్యక్షుడు వాసాల భానుచందర్, గాజుల రాజుగౌడ్, వేముగంటి రాజమౌళి, శీలం కుమార్‌యాదవ్, నాంపల్లి భానుప్రకాష్, మియాపురం శ్రీనివాస్, ఏరుకొండ లక్ష్మయ్యగౌడ్, నల్లగొండ వినయ్‌గౌడ్, మాడా ఆదిరెడ్డి, ఇజ్జగిరి రవీందర్, మోహన్, గట్టు మల్లేష్‌గౌడ్, యాసర్ల శ్రీనివాస్, బొల్లం శ్రీనివాస్, రేగుల పోచాలు, సయ్యద్ బాపుజాన్, దూలం హరీష్‌గౌడ్, నాంపల్లి వరప్రసాద్, దరిపెల్లి రాజయ్య, నల్లగొండ సతీష్‌గౌడ్, బి.రజనీకాంత్, రేగుల రమేష్, పెద్దపల్లి వేణుగోపాల్, ఎండి సలీం, దాసరి శేఖర్, రేగుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.





# నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

నెహ్రూ యువ కేంద్రం, ఫ్రెండ్స్ యూత్ క్లబ్ గుంజపడుగు ఆధ్వర్యంలో గొల్లపల్లిలో నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్‌లో భాగంగా కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించగా కబడ్డీలో ప్రథమ, ద్వితీయ బహుమతులు, రాపల్లి, శివాజీ యూత్ గుంజపడుగు జట్లు గెలుపొందగా వాలీబాల్‌లో ప్రథమ, ద్వితీయ, బహుమతులు గొల్లపల్లి, మల్లన్నపేట్, జట్లు గెలుపొందాయి. ముఖ్య అతిథులుగా విచ్చేసిన బిజెపి మండల అధ్యక్షులు కట్ట మహేష్, అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర నాయకులు నర్సాపురం రవీంధర్, బిజెపి నాయకులు గుర్రం రంజిత్‌రెడ్డిలు హాజరై బహుమతి ప్రధానం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ క్రీడలు శరీర దారుఢ్యంతో పాటు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, చిన్నతనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరూ గెలుపోటములు పట్టించుకోకుండా క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. క్రీడల్లో ముందుకు సాగాలంటే సాధననే ముఖ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి గుంటి మధు, రవితేజ, మనోజ్, సంతోష్, రాజు, ప్రశాంత్, నేహ్రూ, యువకేంద్ర వాలంటీర్ మారం గణేష్ తదితరులు పాల్గొన్నారు.




# నేరాలు-దారుణాలు

## ఎస్సై శ్రీధర్‌ను సన్మానించిన కాంగ్రెస్ నాయకులు



జూలపల్లి, ప్రభాతవార్త : ఎస్సై శ్రీధర్‌కు ఘనసన్మానం, ఈ మేరకు ఆదివారం రోజున జూలపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతనంగా ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీధర్‌ను కలిసిన తేలుకుంట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంపెల్లి స్వామి, మాజీ ఎంపిటిసి మంద లక్ష్మణ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మంద రమేష్, గ్రామశాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు మేకల శ్రీకాంత్, జనుప తిరుపతి, కనకం తిరుపతి, మారం మల్లేశం, తడుకపెళజ్ల శంకర్, భూపెల్లి లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు



జూలపల్లి, ప్రభాతవార్త : జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామంలో ఆదివారం రోజున బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పక్షవాతం వచ్చిన వారికి, వికలాంగులకు పండ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు సంకెళ్ల లక్ష్మీ నరసయ్య, అరికోల్ల శంకర్, తొగరి శ్రీనివాస్, కొండపల్లి కృష్ణమూర్తి, కల్లేపల్లి లింగయ్య, కల్లెపల్లి స్వామి, అంజయ్య, కిషన్, తోటరి నరేష్, కల్లేపల్లి లచ్చయ్య, ఎంపిటిసి కత్తెర్ల శ్రీనివాస్, కొత్తపల్లి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

**ఎలిగేడు, ప్రభాతవార్త :**

పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం ఎలిగేడు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు బైరెడ్డి రామిరెడ్డి, నాయకులు పోచయ్య, బాపయ్య, వినోద్, మాజీ సర్పంచి మాడ కొండల్‌రెడ్డితో పాటు టిఆర్ఎస్ కార్యకర్తలు ప్రవీణ్, రాజనరసయ్య, అంజయ్య, తిరుపతిరెడ్డి, సాయినాథ్ పాల్గొన్నారు.



కోరుట్ల వార్త

## ఘనంగా విశ్వశాంతి స్కూలు వీడ్కోలు హంగామా

**కోరుట్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

కోరుట్ల పట్టణంలోని విశ్వశాంతి హై స్కూలులో పదవతరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు తాము విద్యను అభ్యసించిన పాఠశాలలోని మధుర స్మృతులను నెమరవేసుకొని చక్కని నృత్యాలతో అథితులను అలరించారు. పాఠశాల కరస్పాడెంట్ బ్రహన్న, శంకర్ శర్మ, ప్రిన్సిపాల్ చీటి సత్యం రావు, ప్రధాన వక్త బట్టు హరికృష్ణలు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని పెర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు గంగిశెట్టి కృష్ణ, కటుకం రాజేష్, విద్యార్థులు, తల్లితండ్రులు పాల్గొన్నారు.



# ఎల్ ఎఫ్ ఎస్ కలాం సైంటిఫిక్ అప్టిట్యూడ్ పరీక్ష నిర్వహించిన అభ్యాస్ అకాడామీ

**కోరుట్ల టౌన్ ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :**

స్థానిక లిటిల్ ఫ్లవర్ హై స్కూలు కోరుట్లలో ఆదివారం అభ్యాస్ అకాడామీ హైదరబాద్ వారి అధ్వర్యంలో పదవ తరగతి అంతర్ రాష్ట్ర స్థాయి కళాం సైంటిఫిక్ ఆప్టిట్యూడ్ పరీక్షను మూడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో పరీక్ష రాసిన 45 వేల మంది విద్యార్థులలో అత్యంత ప్రతిభ కనభరచిన ముగ్గురికి అవార్డులు ప్రధానం చేయన్నుట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపకులు తుమ్మనపల్లి సత్యనారయణ, ముఖ్య అతిథులు రవి ప్రసాద్, రామారవు, ప్రసాద్ గౌడ్, ఆకుల రాజేష్, బండి మహదేవ్, అభ్యాస్ ఆకాడామీ మేనేజర్ మణాకంఠ, పాఠశాల ప్రిన్సిపాల్ గంగాధర్,



మనోజ్‌కుమారులు పాల్గొన్నారు.



## వికలాంగుల ఆత్మీయ సమ్మేళనం

**కోరుట్ల (అర్బన్) ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :**

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేంద్రంలో త్వరలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వికలాంగుల విభాగం అధ్వర్యంలో వికలాంగుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం జరుగుతున్నదని వికలాంగులు విజయవంతం చేయాలని కోరారు. కోరుట్ల నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ వికలాంగుల విభాగం అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, నాయకులు తిరుమల గంగాధర్, కొంతం రాజన్న, కృషాణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఏరువాక సాగారో రన్నో రైతన్న

**-వర్షాకాలంతో దాదాపు సమానంగా యాసంగి వరి నాట్లు**

**- వరి నాట్లలో నిమగ్నమైన రైతులు కూలీలు**

**-ప్రకృతి తల్లి కనికరించాలని అన్నదాతల వేడుకలు**

**నల్లబెల్లి, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త**

ఏరువాక సాగారో రన్నో రైతన్న అనే పాటకు అనుగుణంగా గత 15 రోజులుగా వర్షాకాలానికి దాదాపు దగ్గరలో యాసంగి నాట్లు మొదలయ్యాయి.వర్షాకాలంతో సమానంగా యాసంగి నాట్లు మొదలు కావడంతో రైతులు కూలీలు వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.ఓ పక్క మేడారం సమ్మక్క సారలమ్మ జాతర కొనసాగగా మరోపక్క యాసంగి వరి నాట్ల పండుగ కొనసాగుతుంది.నల్లబెల్లి మండలంలోని అన్ని గ్రామాలలో రైతన్నలు వర్షాకాలం మాదిరిగానే యాసంగి వ్యవసాయ పనుల్లో భాగంగా వరినాట్లలో నిమగ్నమయ్యారు.దాదాపుగా వర్షాకాలంలో సాగు చేసిన వరి పంటకు కొద్ది గొప్ప తేడాతో సరిసమానంగా వరి నాట్లు వేయడం పట్ల రైతన్నలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.గత వారం రోజులు సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వరి నాట్లు అంతంతమాత్రంగా కొనసాగిన శనివారం నుండి మళ్లీ వరినాట్ల ప్రక్రియ రైతులు రైతు కూలీలు కొనసాగిస్తూనే ఉన్నారు.ఇప్పటివరకు మండల వ్యవసాయ అధికారులు వరి నాట్ల గురించి దాదాపుగా సాగు అంచనా పూర్తి చేశారు.ఎస్సారెస్పీ కాలువ,రంగారాయ చెరువు కాలువ మండలంలోని పలు చెరువుల ఆయకట్ట కింద పొలాల నాట్లు కొనసాగుతుండడంతో వర్షాకాలం వ్యవసాయంలాగా



యౌసము కొనసాగుతుందని పలువురు రైతులు పేర్కొంటున్నారు.వందల హెక్టార్లలో వరి సాగు కొనసాగడంలో భాగంగా అన్నదాతలు నాట్లు వేస్తున్నట్లు వ్యవసాయ అధికారులు పేర్కొన్నారు.

### ప్రకృతి తల్లి కనికరించాలి...

వర్షాకాలం వరి సాగుతో సమానంగా యాసంగి వరిసాగు కొనసాగుతుండడంతో ప్రకృతి తల్లి సహకరించి పంటలకు ఎలాంటి నష్టం వాటిల్లకుండా సహకరించాలని పండిన వరి ధాన్యానికి గిట్టుబాటు ధర కలిగేలా రైతన్నలను దీవించాలని అన్నదాతలు ప్రకృతి తల్లిని వేడుకున్నారు.మొత్తంగా వర్షాకాలంలో యాసంగి పంట నాట్లు కొనసాగుతుండడంతో పలువురు ఆనందం వ్యక్తం చేశారు.



## ఇష్టపడి చదివితే ఉత్తమ ఫలితం సాధించొచ్చు

**గొల్లపల్లి,ప్రభాతవార్త :**

గొల్లపల్లి మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే గురుకుల సొసైటీ ఆధ్వర్యంలో లీడ్ ఇండియా 2020 ఎన్‌జివో ఫౌండేషన్ సహకారంతో పదవ తరగతి విద్యార్థినిలకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన లీడ్ ఇండియా స్టేట్ సమన్వయ కర్త తాడూరి శ్రీనివాసచారి హాజరై మాట్లాడుతూ ఇష్టంతో చదవడంతో విద్యార్థిని,విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు.ఇందులో భాగంగా పరీక్షల పట్ల అవగాహన కల్పించారు.10 జిపిఎ ఎలా సాధించాలి.జ్ఞాపకశక్తిని ఎలా పెంచుకోవాలి.జీవితానికి ఒక లక్ష్యం పెట్టుకొని దాన్ని సాధించాలన్నారు.ఈ కార్యక్రమంలో లీడ్ ఇండియా డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ డా.తాడూరి వంశీకృష్ణ,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మ,ఉపాధ్యాయురాలు రోజ,సాహిత్య,తదితరులు పాల్గొన్నారు.

## ఎండపల్లి మండల మాదిగ దండు సంక్షేమ సంఘం నూతన అధ్యక్షుడిగా నియామకం

**ఎండపల్లి,ప్రభాతవార్త :**



జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో మాదిగ మహాదండు సంక్షేమ సంఘం మండల అధ్యక్షునిగా చొప్పదండి రాములుకు రాష్ట్ర అధ్యక్షులు కుషినపల్లి దుర్గయ్య నియామకం పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో కుషనపల్లి మల్లయ్య మాజీ ఎంపిటిసి బొల్లిస్వామి,బత్తరి మల్లేషం,సుంచు అంజయ్య,గాలిపెల్లి శ్రీనివాస్,బోయిని సుదర్శన్,మహేంధర్,రిషి పవన్ కళ్యాణ్,అర్జున్,మనోజ్,రామిల్ల అజయ్,చొప్పదండి రఘు,కొరవేణి సిద్దు,ఇరుగు రాళ్ల జోయల్,ఆర్.ప్రకాష్‌లు పాల్గొన్నారు.

## బోల శంకరుని దర్శించుకున్న చల్మెడ

**భీమారం,ప్రభాతవార్త :**

జగిత్యాల జిల్లా భీమారం మండలంలోని ఈదుల లింగంపేట గ్రామంలో ఆదివారం శ్రీ భోళా శంకరస్వామి జాతరలో వేములవాడ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంచార్జీ చల్మెడ లక్ష్మి నరసింహారావు పాల్గొని భోల శంకరుని ఆలయంలో శంకరుని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లావైస్ చైర్మన్ ఒద్దునేని హరి చరణ్‌రావు,లోక జలపతిరెడ్డి,రానవేణి శంకర్,పల్లెరాజు,కంచి శంకర్,క్యాతం సత్తిరెడ్డి,ఎలుమల్ల గంగారెడ్డి,మల్లికా అశోక్,గంగపు ఆనందం,లోక రవి,అర్సే అనిల్,ఈలేటి గంగారెడ్డి,పలుక అశోక్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ఘనంగా తాటిపెల్లిలో శ్రీ వెంకటేశ్వర స్వామి రథోత్సవం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల మండలం తాటిపెల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి 40వ వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఇట్టి శ్రీ వెంకటేశ్వర స్వామి జాతర కార్యక్రమంలో భాగంగా రథోత్సవంలో తాటిపల్లి గ్రామస్తులతో పాటు ఇతర ప్రాంతాల నుండి అధిక మొత్తంలో భక్తులు ప్రజలు పాల్గొని శ్రీ వెంకటేశ్వర స్వామిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని టెంకాయలు కొట్టి మొక్కులు చెల్లించుకున్నారు. అంతకుముందే ఇట్టి కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాద వితరణను భూదాతలు భువనగిరి శివ నాగయ్య వంశీకులు ఆధ్వర్యంలో సుమారు ఆరువేల మందికిఅన్న ప్రసాద అన్న వితరణ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సహకరించినటువంటి గ్రామ ప్రజలకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా బోనగిరి శివ నాగయ్య కుటుంబీకులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, గ్రామ ప్రజలు,ఆలయ కమిటీ వారి ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.



# అంగరంగ వైభవంగా శ్రీముత్యాల పోచమ్మ నల్ల పోచమ్మ జాతర మహోత్సవం

**బుగ్గారం,ప్రభాతవార్త :** బుగ్గారం మండల కేంద్రంలో ఆదివారం రోజున శ్రీ ముత్యాల పోచమ్మ నల్లపోచమ్మ అమ్మవార్ల రథోత్సవ వేడుకలు ఆలయ కమిటీ అంగరంగ వైభవంగా నిర్వహించింది. ఆదివారం ఉదయం నుండి గ్రామ పరిసర ప్రాంత ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. శివదీక్ష స్వాములు,శివసత్తులు డోలు వాయిద్యాల మధ్య దేవాలయం వరకు ఊరేగింపుగా చేరుకొని అమ్మవార్లకు రథం ముందు పట్నం వేసి పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మపురి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,స్థానిక ఎంపిపి బాధినేని రాజమణి,జెడ్పిటిసి బాధినేని రాజేంధర్,కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రెహమాన్,మాజీ సర్పంచ్ మసర్తి రాజిరెడ్డి,ఆలయ కమిటీ అధ్యక్షుడు మసర్తి నర్సయ్య,ఉపాధ్యాక్షుడు పరుమాల శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి కాసెట్టి రమేష్,కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల సుభాష్,ఉపాధ్యాక్షుడు నగునూరి నర్సాగౌడ్,జంగ శ్రీనివాస్,సిగిరి అంజిత్‌కుమార్,తాడిపు లింగన్న,పెద్దనవేణి శంకర్,భారతపు మహేష్,సుంకం ప్రశాంత్,భారతపు



గంగాధర్,కొడిమ్యాల రాజన్న,దసర్తి తిరుపతి,మూల శ్రీనివాస్,ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్,టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ**

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** మాస్టర్ ప్లాన్‌లో ఆమోదం పొందిన గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డుకు కలిపే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలి. జగిత్యాల పట్టణంలోని ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్‌ను కలిపే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని జగిత్యాల జిల్లా కలెక్టర్, టౌన్ ప్లానింగ్ డైరెక్టర్‌కు ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖ రాసారు. జగిత్యాల మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా క్రమబద్దంగా నిర్మాణాలు చేపట్టేలా రాష్ట్రప్రభుత్వం గతంలో మాస్టర్‌ప్లాన్ ఆమోదించింది. మాస్టర్ ప్లాన్‌కు అనుగుణంగా తులసినగర్,ధరూర్ క్యాంప్ అంతర్గాం వైపు నుండి నిజామాబాద్ వైపు వెళ్లే వాహనాలను బీట్ బజార్‌వైపు వెళ్లకుండా ఎల్ఎల్ గార్డెన్ నుండి గుట్ట రాజేశ్వర స్వామి రోడ్డును లింక్‌చేసే విధంగా 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ఆమోదించారు. రోడ్డు విస్తరణ కోసం గతంలో జగిత్యాల మున్సిపల్ వైపు నుండి ఏ విధమైన రోడ్డు నిర్మాణ కార్యక్రమాన్ని రోడ్డు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదన పెగ్ మార్కింగ్ చేయబడలేకపోవుటచే ఒక విధంగా మున్సిపల్ ప్లానింగ్ అధికారుల నిర్లక్ష్యం వహించారు. ప్రతిపాదిత రోడ్డుకు ఆంటకాలు ఏర్పరిచే విధంగా అక్రమ నిర్మాణాలు చేపట్టబడుట కూడా జరిగిందని





చెప్పకతప్పదు. గతంలో మాస్టర్‌ప్లాన్ ఆమోదించిన 60 ఫీట్లు రోడ్డు అలైన్‌మెంట్‌కు సంబంధించి పెగ్ మార్కింగ్ చేపట్టడంతో భవిష్యత్తులో అక్రమ నిర్మాణాలు చేపట్టకుండా,రోడ్డు నిర్మాణంతో ప్రజలకు సౌకర్యం ఒనగూరుతుంది. తక్షణమే 60 ఫీట్ల రోడ్డు విస్తరణ ప్రతిపాదిత పనులు చేపట్టేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి లేఖలో కోరారు.

# ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయం





**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్**

**ధర్మపురి,ప్రభాతవార్త :** ప్రజలకు వైద్య పరంగా సాయమందించేందుకు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ అన్నారు. ధర్మపురిలోని కాశెట్టివాడలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు చీపిరిశెట్టి రాజేష్ ఆధ్వర్యంలో జగిత్యాలలోని అపెక్స్ ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఆదివారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని లక్ష్మణ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్‌కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం విద్య,వైద్యం పరంగా ప్రత్యేక దృష్టి సారిస్తుందని అన్నారు. నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగా ఎలాంటి సహకారమైనా ప్రభుత్వ పక్షాన అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ధర్మపురి శ్రీ లక్ష్మినరసింహస్వామి దేవాలయాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయంలో అర్చకులు లక్ష్మణ్‌కుమార్‌కు స్వామివారి శేషవస్త్రంతో పాటు ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు, సంగనబట్ల దినేష్,కటారి చంద్రశేఖర్,వేముల రాజేష్,చీపిరిశెట్టి రాజేష్,కాంగ్రెస్‌పార్టీ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల వార్త

# ఉచిత శస్త్ర కంటి చికిత్స



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జగిత్యాల పావని కంటి ఆసుపత్రి,ఆపి,రోటరీ క్లబ్ జగిత్యాల వారి ఆధ్వర్యంలో జగిత్యాల నియోజకవర్గ,పరిసర ప్రాంతాలకు చెందిన నిరుపేదలు 19 మందికి ఉచిత కంటి శస్త్ర చికిత్స చేసి,ఉచిత మందులు,కళ్ల అద్దాలు పంపిణీ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్‌కుమార్. ఈ కార్యక్రమంలో డా. విజయ్,ధరూర్ మాజీ సర్పంచ్ ప్రభాకర్,రాయికల్ మాజీ ఎంసి వైస్ చైర్మన్ బర్కం మల్లేష్,పట్టణ యూత్ ఉప అధ్యక్షులు ఏనుగుల రాజు,ఆసుపత్రి సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల,పెన్షనర్ల వైద్య ఖర్చులపై ప్రభుత్వ వివరణ

**- టిపెన్షనర్ల జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్**

**జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :** ప్రభుత్వ ఉద్యోగులు,పెన్షనర్లు ప్రైవేట్ హెల్త్ ఇన్సూరెన్స్ పొంది తిరిగి అదే ప్రభుత్వ మెడికల్ రియింబర్స్‌మెంట్ పొందవచ్చునా అనే విషయంలో ప్రభుత్వం జారీ చేసిన వివరణాత్మక ఉత్తర్వులను తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి,జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి అశోక్‌కుమార్ తెలిపారు. జీవో నెంబర్ 77 ద్వారా ప్రభుత్వ ఉద్యోగి,పెన్షనర్ వైద్య చికిత్సలకు అయిన ఖర్చులు ప్రైవేట్ మెడికల్ ఇన్సూరెన్స్ ద్వారా పొందినప్పటికీ తిరిగి ప్రభుత్వ మెడికల్ రీయింబర్స్‌మెంట్ ద్వారా పొందే వీలుందని,అయితే వైద్య ఖర్చులకు అయిన మొత్తం బిల్ కంటే ఎక్కువగా పొందే వీలు లేదని ప్రభుత్వ కార్యదర్శి ఉత్తర్వుల్లో వివరించారని హరి అశోక్‌కుమార్ ఉద్యోగుల,ఉపాధ్యాయుల,పెన్షనర్ల సమాచారం కోసం తెలిపారు.

# పెన్షనర్స్ వాయిస్ ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా శాఖ రూపొందించిన పెన్షనర్ల గొంతుకల మలచిన పెన్షనర్స్ వాయిస్ మాస పత్రికను ఆ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్ కుమార్ ఆవిష్కరించారు. ఆదివారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంలో ఆదివారం జరిగిన ఈ కార్యక్రమంలో హరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర ప్రభుత్వం గుర్తింపు పొంది టీ ఉద్యోగుల జెఎసి అనుబంధ అసోసియేషన్ గా పెన్షనర్ల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర అధ్యక్షుడు గాజుల నర్సయ్య ఆధ్వర్యంలో పోరాడుతున్నదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బొల్లం విజయ్,కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,సహాయ అధ్యక్షుడు పి. హన్మంతరెడ్డి,ఉపాధ్యాక్షులు వెలుముల ప్రకాష్. ఎండి యాకూబ్,దిండిగాల విట్టల్,మహిళా కార్యదర్శి బి. కరుణ,ఆర్గనైజింగ్ కార్యదర్శులు వుసాల అశోక్‌రావు,కొయ్యడ సత్యనారాయణ,జగిత్యాల యూనిట్ అధ్యక్షుడు బి. రాజేశ్వర్,కోరుట్ల అధ్యక్షుడు పబ్బా శివానందం,మెట్‌పల్లి అధ్యక్షుడు గంగాధర్,మల్యాల అధ్యక్షుడు ఎండి యాకూబ్,ధర్మపురి అధ్యక్షుడు కండ్లే గంగాధర్,రాయికల్ అధ్యక్షుడు వేణుగోపాల్‌రావు,తదితరులు పాల్గొన్నారు.



# పొంచి ఉన్న ప్రమాదం

- హై టెన్షన్ స్తంభం తొలగిస్తే నో టెన్షన్ - కాలేజ్ రోడ్డుకి అడ్డుగా ఇనుప స్తంభం

**ఇబ్రహీంపట్నం - ప్రభాతవార్త :** రోడ్డు మధ్యలో ఎలాంటి రక్షణ లేకుండా ఉన్న హై టెన్షన్ స్థంభం తొలగిస్తేనే నో టెన్షన్ లేదంటే విద్యార్థులకు నిత్యం టెన్షన్ తప్పదు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలకు వెళ్ళే దారిలో రోడ్డుకి మధ్యలో 33కెవి హై టెన్షన్ విద్యుత్ ఇనుప స్థంభం అడ్డుగా ఉండడం వల్ల అటుగా వెళ్ళే విద్యార్థులకు ప్రమాదం ఉంది. జూనియర్ కళాశాల భవనం ఏర్పడి ఏళ్ళు గడుస్తున్నా రోడ్డుకి అడ్డుగా ఉన్న స్థంభం మాత్రం అధికారులుగాని, నాయకులు గాని తొలగించటం లేదు. గతంలో కమన్ నిర్మాణం కంటే ముందు రోడ్డు మధ్యలో ఉన్న ఆ విద్యుత్ స్థంభానికి ఢీ కొని ఓ యువకుడు సైతం మృతి చెందాడే. అయినా అధికారులలో మాత్రం చలనం రాలేదు. అసలే 33 కెవి విద్యుత్ లైన్ పైగా ఇనుప స్థంభం కావడంతో విద్యార్థులు కళాశాలకు ఈ



రోడ్డు నుంచి వెళితే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని విద్యార్థులకు భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదం జరగక ముందే అధికారులు స్పందించి విద్యుత్ స్థంభాన్ని తొలగించి ప్రమాదాలు నివారించాల్సిన అవసరం అధికారులపై ఎంతైనా ఉంది.

# బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

- బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** బిజెపి విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ తెలిపారు. ఆదివారం పట్టణంలోని వాసవి గార్డెన్స్‌లో బిజెపి ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ పార్లమెంట్ ప్రభారి వెంకట రమణి, విస్తారక్ రాం ప్రభాకర్‌లు హాజరయ్యారు. ఈమేరకు బిజెపి జిల్లా అధ్యక్షుడు మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని దేశంలో మోడి నాయకత్వాన్ని బలపరిచేందుకు ఔరేక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో గత పది సం.లలో కేంద్రంలోని బిజెపి సర్కార్ మోదీ చేపట్టిన సంక్షేమ పథకాల ద్వారా దేశం ఎంతో పురోగతి సాధించిందన్నారు. మరోసారి నరే ంద్ర మోదీ నాయకత్వాన్ని దేశ ప్రజలు బలపరచాలని రామ రాజ్యాన్ని నిర్మాణం చేసుకునేందుకు బిజెపికి మద్దతు పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణాధ్యక్షుడు బొడ్ల రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి, బిజెవైఎం రాష్ట్ర కార్యవర్గ



సభ్యుడు దొనికెల నవీన్, మండలాధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, నాయకులు సుంకెట విజయ్, కొక్కు గంగాధర్, గుంటుక సదాశివ్, వడ్డేపల్లి శ్రీనివాస్, బొడ్ల నాగేష్, లక్ష్మణ్, నరేష్, అనిల్, రమేష్‌యాదవ్, గౌతమ్, తోకల సత్యనారాయణ, భాస్కర్, మారుతి, సౌజన్య, సునీత, ఆయా మండలాల బూత్ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## సేవాలాల్ కమిటి చైర్మెన్‌గా జరుపుల రవి నాయక్



**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** కోరుట్ల నియోజకవర్గ సంత్ సేవాలాల్ మహారాజ్ ఉత్సవ కమిటి చైర్మెన్‌గా జరుపుల రవి నాయక్ (పటివిడి తండా), వైస్‌చైర్మెన్‌గా గుగ్లావత్ ప్రభాకర్ నాయక్ (ఎస్ఆర్ తండా)లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహకులు సునావత్ రాజు, జరుపుల రాయల్ నాయక్, గుగ్లావత్ శివలాల్ నాయక్, భీంరాజ్ నాయక్, వసంత్, సుధాకర్, ప్రసాద్‌లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు నూతనంగా నియమకమైన జరుపుల రవినాయక్ మాట్లాడుతూ బంజారా అభివృద్ధికి పాటుపడుతానని, మెట్‌పల్లిలో సేవాలాల్ మహారాజ్ మందిరం నిర్మాణంకు పాటుపడుతానని తెలిపారు. అలాగే తన ఎన్నికకు సహకరించిన వారందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జరుపుల బుజ్జి గోవింద్ నాయక్, జామున రాములు నాయక్, శంకర్ నాయక్, ఎర్రాపూర్ సర్పంచ్ రాజు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

- ఆరోపణ ఋజువు చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు
- బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు



**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై కో ఆప్షన్ సభ్యుడు వన్నాల మాధవరెడ్డి అసత్య ఆరోపణలు చేయడం సరికాదని ఇట్టి ఆరోపణలను బిఆర్ఎస్ పార్టీ తరుపున ఖండిస్తున్నామని, ఆరోపణలను ఋజువు చేయని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు తెలిపారు. ఆదివారం పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బోయినపల్లి చంద్రశేఖర్‌రావు మాట్లాడుతూ ఇటీవల జరిగిన సాధారణ ఎలక్షన్స్‌లో కో ఆప్షన్ వన్నాల మాధవరెడ్డి కాంగ్రెస్ పార్టీ కోవర్టుగా ఉండి పార్టీ అంతర్గత విషయాలను కాంగ్రెస్ పార్టీకి అందజేశారన్నారు. ఇట్టి విషయం పలుమార్లు జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు దృష్టికి తీసుకపోవడం జరిగిందని జిల్లా అధ్యక్షుడు మందలించిన మాధవరెడ్డి తన తీరు మార్చుకోలేదన్నారు. ఈ శుక్రవారం మున్సిపల్ చైర్‌పర్సన్ భర్తపై అనుచిత వాఖ్యలు చేశాడని దీనిని బిఆర్ఎస్ పార్టీ ఖండిస్తుందని తెలిపారు. ఆరోపణ ఋజువు చేయాలని లేని పక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని వెంటనే జిల్లా అధ్యక్షుడి ఆదేశాల మేరకు వన్నాల మాధవరెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే కో ఆప్షన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు మొరపు గంగాధర్, లంక గంగాధర్, పురుషోత్తం, ఉజగిరి శ్రీనివాస్, ద్యావనపల్లి రాజారాం, కొమొరెడ్డి శ్రీనివాస్, ఎనుగందుల శ్రీనివాస్, మార్గం హనుమాండ్లు, జియా, ఉజ్జల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వృద్ధుల ఆశ్రమం సందర్శన

- కిచెన్ గార్డెన్ చూసి అభినందించిన పర్సన్స్ విత్ డిసేబులిటీస్, సీనియర్ సిటిజన్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ ట్రాన్స్ జెండర్స్ కమిషనర్



**తంగళ్ళపల్లి, ప్రభాతవార్త:** తంగళ్ళపల్లి మండలం మండేపల్లిలోని వయోవృద్ధుల ఆశ్రమాన్ని పర్సన్స్ విత్ డిసేబులిటీస్, సీనియర్ సిటిజన్ అండ్ వెల్ఫేర్ ఆఫ్ ట్రాన్స్ జెండర్స్ వాఖ కమిషనర్ బి.శైలజ ఆదివారం ఆకస్మికంగా సందర్శించారు. ఆశ్రమంలోని అన్ని గదులను పరిశీలించారు. అలాగే సదనంలో పెంచుతున్న కిచెన్ గార్డెన్ మొక్కలను చూసి అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ వయోవృద్ధుల ఆశ్రమంలో ఉంటున్న నివాసితులతో మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారికి అందుతున్న వసతులపై ఆరా తీశారు. వారికి అందిస్తున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే వయోవృద్ధులు కోరినట్లు మెరుగైన సేవలు అందించాలని, రోజూ గుడ్లు, అరిపండ్లు తప్పనిసరిగా అందించాలని ఆదేశించారు. అలాగే వారికి ఆస్తి, ఏమైనా కుటుంబ సంబంధిత వివాదాలు ఉంటే సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారులతో మాట్లాడి వాటిని వెంటనే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలోజిల్లా సంక్షేమాధికారి శ్రీలక్ష్మిరాజం, సిబ్బంది పాల్గొన్నారు.



## తెలంగాణ 8వ రాష్ట్ర మహాసభల్లో పద్యకవి వెంకట్

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :** మెట్‌పల్లి మండలంలోని పెద్దాపూర్ క్యాంపు తెలంగాణ రాష్ట్ర గురుకుల బాలుర విద్యాలయం, జూనియర్ కళాశాల సంస్కృతోపన్యాసకులు, ప్రముఖ పద్యకవి, వాఖ్యాత బి.వెంకట్ హైదరాబాద్‌లోని బషీర్‌బాగ్‌లోని ప్రెస్‌క్లబ్, ప్రజాకవి గద్దర్, దిక్సూచి స్వరం పల్లెల రాజయ్య ప్రాంగణంలో జరిగిన తెలంగాణ రచయితల వేదిక 8వ రాష్ట్ర మహాసభల్లో ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వెంకట్ వివిధ ప్రక్రియల సాహిత్యంపై సందేశమిచ్చారు.



## స్నేహాలయ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో మధుమితకు సన్మానం

**మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :** మెట్‌పల్లి పట్టణంలో స్నేహాలయ కిట్టి పార్టీ ఆధ్వర్యంలో కిట్టి పార్టీ సభ్యురాలైన పుల్లూరి మధుమిత మెట్‌పల్లి పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలిగా ఎన్నికైన తరుణంలో ఆమెను ఆదివారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కిట్టి పార్టీ సభ్యులు బండారి పావని, కోట ధనలక్ష్మి, బండాహరీషా, బండారి రేవతి, దేవరశెట్టి మంజుల, అనంతుల స్మిత, తదితరులు పాల్గొన్నారు.



# రైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ విఫలం - కృష్ణానాయక్

– పార్లమెంట్ ఎన్నికల్లో తప్పుదు తగిన శాస్త్రి

*గరిడేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ రైతులను ఆదుకోవడంలో పూర్తిగా విఫలమైందని మండల బిఆర్ఎస్ అధ్యక్షులు గుగులోతు కృష్ణా నాయక్ విమర్శించారు. గరిడేపల్లిలో ఆయన విలేకరులతో మాట్లాడుతు అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులను అన్ని విధాల ఆదుకుంటామని చెప్పి ఇప్పుడు వందరోజులైనా కాలేదు అప్పుడే మామీద విమర్శలు చేస్తున్నారని పేర్కొనటం విడ్డూరంగా ఉందన్నారు. రైతులకు రైతుబంధు అందించే విషయంలో, ప్రస్తుతం వేసిన పంటలకు సాగు నీరందించే విషయంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి తన సొంత నియోజకవర్గానికి సాగునీరు,తాగునీరు అందించే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో నాగార్జున సాగర్ జలాశయంలో 490 నీటిమట్టం ఉన్నప్పటికి చివరి భూములకు నీరందించి పంటలు కాపాడిన విషయం రైతులకు తెలుసన్నారు. ప్రస్తుతం సుమారు 518 అడుగుల నీటిమట్టం ఉన్నప్పటికి ఎడుమ కాలువకు నీరివ్వటం లేదన్నారు. సాగర్ నీటిని విడుదల చేయకుండా పంటలను ఎండబెట్టిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. గత ప్రభుత్వంలో కెసిఆర్ రైతులను రాజు లాగా చూడాలన్న ధ్యేయంతో పనిచేసి చూపించారని తెలిపారు. కెసిఆర్ పాలనలో గ్రామాల్లో చెరువులు నీటితో నిండి కళకళలాడాయని, నాణ్యమైన విద్యుత్ అందించడమే కాకుండ రైతులకు పెట్టుబడి సాయాన్ని పట్టుదలతో అందించి రైతులకు నిరంతరం అండగా ఉన్నారని తెలిపారు. ఇప్పుడు రైతులకు పెట్టుబడి సాయం అందక, నాణ్యమైన విద్యుత్ లేక భూగర్భజలాలు అడుగంటి రైతులు ఇబ్బంది పడుతున్నా పట్టించుకునే నాధుడే లేకుండాపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. మాజి ముఖ్యమంత్రి కెసిఆర్ రైతు పక్షపాతి అని ఆయన సారధ్యంలో తెలంగాణలో టన్నుల కొద్ది ధాన్యం పండించేవిధంగా చర్యలు తీసుకున్న ఏకైక నాయకుడు కెసిఆర్ అని తెలిపారు. రాష్ట్రంలో కరెంటు ఉత్పత్తి లేకపోవడంతో ప్రజల అవసరాలకోసం పక్క రాష్ట్రాల్లో కొనుగోలు చేసి ప్రజలకు,రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండ కరెంటు సరఫరా చేసిన ఘనత కెసిఆర్‌కే దక్కుతుందన్నారు. నల్లగొండ జిల్లా దామరచర్ల వద్ద యాదాద్రి థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును నిర్మించిన విషయాన్ని ప్రజలు మరిచిపోలేదని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతాంగానికి సాగునీటిని, ప్రజలకు తాగునీటిని అందించాలని లేనిపక్షంలో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీకి ప్రజలు తగిన విధంగా బుద్ధిచెప్తారని ఆయన హెచ్చరించారు.

# ఇండస్ట్రీయల్ పార్క్‌కు భూసేకరణ నిలిపివేయాలని వినతి

*చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:*



చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలోని 396, 418 సర్వే నెంబర్‌లోని అసైన్డ్, పట్టా భూములను ఇండస్ట్రీయల్ పార్క్‌కు అప్పగించవద్దని కోరుతూ ఆ గ్రామానికి చెందిన నాయకులు, పలువురు రైతులు ఆదివారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎకరాకు రూ. 21లక్షలుఇస్తామని, భూములు తమకు అప్పగించాలని అధికారులు రైతులపై ఒత్తిడి తెస్తున్నారని వాపోయారు. భూములు సేకరణ జీవోను వెంటనే రద్దు చేయించాలని విజ్ఞప్తి చేశారు. వెలిమినేడు గ్రామ పరిధిలో ఇప్పటికే ఉన్న రసాయన పరిశ్రమల నుండి విడుదలయ్యే వాయువుల నుండి తీవ్ర ఇబ్బందులు, అనారోగ్య సమస్యలు ఎదర్కొంటున్నామని పేర్కొన్నారు. ఇండస్ట్రీయల్ పార్కు పేరున నూతనంగా పరిశ్రమలు ఏర్పాటు చేయకుండా చూడాలని కోరారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే వీరేశం రైతుల పక్షాన ఉంటానని, ఆందోళన చెందవద్దని అన్నారు. మంత్రి, సిఎం దృష్టికి తీసుకెళ్ళి భూసేకరణ నిలిపివేసేలా తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి సత్తిరెడ్డి, భూపోరాట సమితి అధ్యక్షులు అంశల సత్యనారాయణ, సామ రాంరెడ్డి, సింగిరెడ్డి అనంతరెడ్డి, అరూరి శివ, పోలగోని శివప్రసాద్, అరూరి వెంకటేశ్వర్లు, శ్రీశైలం ప్రజాపతి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు ఇంటిస్థలాలు అందించాలి - సిపిఎం కార్యదర్శి యాకూబ్

*గరిడేపల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*

అర్హులైన పేదలందరికి ఇంటి స్థలాలతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి అందించాలని మండల సిపిఎం కార్యదర్శి షేక్ యాకూబ్ డిమాండ్ చేశారు. మండలం లోని మంగాపురం గ్రామంలో ఆదివారం జరిగిన సిపిఎం జనరల్‌బాడీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత ప్రభుత్వం 2016 సంవత్సరంలో సమగ్ర సర్వే చేసి రాష్ట్రవ్యాప్తంగా 30లక్షల కుటుంబాలకు ఇంటి స్థలాలు లేవని నివేదిక ఇచ్చిందని తెలిపారు. ఈనివేదక ప్రకారం ప్రతి కుటుంబానికి 120 గజాల ఇంటి స్థలం, ఎస్సీ,ఎస్టిలకు ఇంటిస్థలంలో పాటు 6లక్షల రూపాయలను అందించాలని కోరారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ అర్హులైన వారందరికి ఇంటిస్థలంతో పాటు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇస్తామని హామి ఇచ్చిందని ఆరు గ్యారంటీ పథకాల్లో ఇది కూడా అమలు చేయాలని కోరారు. గత ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టి పది సంవత్సరాలు మోసం చేసిందని దీనిని దృష్టిలో పెట్టుకుని కాంగ్రెస్



ప్రభుత్వం బిఆర్ఎస్‌లా మోసం చేయకుండా ఇచ్చిన హామిని వెంటనే అమలుచేసి మాట నిలబెట్టుకోవాలని కోరారు. కార్యక్రమంలో బూర చిన్న ధరావత్ పంతులు, బానోతు లాలు, నిర్మల సైదమ్మ, లక్ష్మి, పద్మ, నాగయ్య,కోటియ, రావూరి మంగయ్య, భీమ్లా పాల్గొన్నారు.

# గరిడేపల్లి మండలానికి 2కోట్ల 50లక్షల నిధులు మంజూరు - ఎంపిపి పెండెం సుజాత

*గరిడేపల్లి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త*



గరిడేపల్లి మండలానికి సిసి రోడ్ల అభివృద్ధి కోసం రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి 2 కోట్ల 50 లక్షల రూపాయల నిధులు మంజూరు చేసినట్లు ఎంపిపి పెండెం సుజాతశ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. మండల కేంద్రమైన గరిడేపల్లిలోని ఎరుకల వాడలో 20లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్‌రెడ్డితో కలిసి ఆమె ప్రారంభించారు. ఈసందర్భంగా మాట్లాడుతు మండలానికి ఎన్ఆర్ఈజిఎస్ పథకం కింద ఈ నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. మండలంలోని గ్రామాల్లో ప్రజలకు ఎంతో అవసరమైన రోడ్ల నిర్మాణా నికి నిధులు మంజూరు చేసిన మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మాజి జడ్‌పిటిసి పెండెం శ్రీనివాస్‌గౌడ్,మాజి ఎంపిపి పయిడిమర్రి రంగనాథ్, పెండెం ముత్యాలు, గట్టికొప్పుల లక్ష్మారెడ్డి, గట్టికొప్పుల కృష్ణారెడ్డి, కొలిపాక కృష్ణ, మేకపోతుల అఖిల్, మామిడి భాస్కర్, గుండు సైదులు, కొలిపాక వెంకన్న, మేకపోతుల నాగయ్య, పెండెం రమేష్, సతీష్, కాశయ్య, బండ వెంకటరెడ్డి, సీతారాంరెడ్డి, మేకపోతుల కొండలు, పిట్ట సైదులు, నవీన్, మచ్చ హుస్సేన్, కాశయ్య, సతీష్, హుస్సేన్ నాగేశ్వరరావు, వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రోక్తంగా స్వామి వారి గరుడ సేవ



**నార్కట్‌పల్లి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:** ప్రసిద్ధ హరిహర క్షేత్రం గోపలాయిపల్లి శ్రీశ్రీ వారిజాల వేణుగోపాల స్వామి దేవస్థాన వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఉత్సవాలలో భాగంగా ఆదివారం స్వామి వారి నిత్యకైంకర్యాలు, ఉదయం సాయంత్రం హోమము, బలిహరణం, సాయంకాలం గరుడ సేవను ఆలయ పురవీధుల్లో స్వామి వారిని ఊరేగించారు. భక్తులు గోవింద నామస్మరణ చేస్తూ స్వామి అమ్మ వార్లను సేవి ంచారు.దేవాలయ అనువంశిక ధర్మకర్త కోమటిరెడ్డి మోహన్ రెడ్డి దంపతులు, ఆలయ కార్యనిర్వహణాధికారి నాగిరెడ్డి ల ఆధ్వర్యంలో అర్చకులు శాస్త్రోక్తంగా ఉత్సవాలను నిర్వహించారు.కార్యక్రమంలో భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# వైభవంగా దేవతా మూర్తుల విగ్రహాల ప్రతిష్ట

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త:** చిట్యాల మండలం బొంగోనిగూడెం గ్రామంలో శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన గణపతి, నంది, నవగ్రహాలు, జంట నాగులు, జగత్కారిణి విగ్రహాల ప్రతిష్టాపన ఆదివారం వైభవంగా జరిగింది. ఈసందర్భంగా గణపతి పూజ, స్వస్తి వాచనం, వాస్తుపూజ హోమంతో పాటు పలు పూజా కార్యక్రమాలు వేద పండితులు మంత్రోచ్ఛారణలతో శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో విగ్రహాల ఏర్పాటుకు సహకరించిన దాతలు వెలిమినేటి నర్సిరెడ్డి, పన్నాల నీరజ మహేందర్‌రెడ్డి, వెలిమినేటి సబితా, వెలిమినేటి బుచ్చిరెడ్డి, కళమ్మ, బొబ్బల



స్వర్ణలత, వెంకటేశ్వర్ రెడ్డి, ఆలయ పూజారులు ప్రభాకర్ శర్మ, రవిశర్మ, రాగిచేడు జయంత్ కుమార్ శర్మలను ఆలయ చైర్మన్ సామిడి సాయి కుమార్, పంచాయతీ కార్యదర్శి గోలి మల్లేష్, సామిడి మోహన్‌రెడ్డి, ఏనుగు గోపాల్‌రెడ్డి సామ సత్తిరెడ్డి, తీగల శ్రీధర్ రెడ్డిలతో కలిసి శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో మహేందర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, సందీప్‌రెడ్డి, ప్రవీణ్‌రెడ్డి, ఎంపల్ల పద్మ, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజన సంఘం డివిజన్ అధ్యక్షుడిగా గణేష్ నియామకం

*చండూరు,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం చండూరు డివిజన్ అధ్యక్షుడిగా కురుపాటి గణేష్ నియమితులయ్యారు.ఆదివారం తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం సమావేశం అంబేద్కర్ భవన్‌లో జరిగింది. ఈ సమావేశంలో షెడ్యూల్ కులాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కత్తుల మల్లేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కత్తుల జగన్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కురుపాటి గణేష్‌ను చండూరు డివిజన్ అధ్యక్షునిగా నియమిస్తూ నియామక పత్రం అందజేశారు. చండూరు మండల ,గ్రామ శాఖల పూర్తి స్థాయి కమిటిఆలను నియమించాలని అన్నారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షుడు కొండేటి వెంకట్,కమిటి సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.



# నల్ల బజారుకు చేరుతున్న అంగన్‌వాడీ కందిపప్పు

- యాప్ ట్యాంపరింగ్ చేస్తూ పిల్లల కడుపు కొడుతున్న అధికారులు





**మంథని - ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వార చిన్నపిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలకు వస్తున్న కందిపప్పును కొంతమంది అధికారులు అంగన్‌వాడీ యాప్‌ను ట్యాంపరింగ్ చేస్తూ పందికొక్కుల్లా మెక్కుతు నల్ల బజారుకు చేరుస్తున్నారు. మంథని ఐసీడీఎస్ ప్రాజెక్టులో పనిచేస్తున్న సూపర్‌వైజర్లలో కొంతమంది పై అధికారులతో కుమ్మకై అంగన్‌వాడీ యాప్‌ను ట్యాంపరింగ్ చేస్తూ పసిపిల్లకు చేరాల్సిన కందిపప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలించి జేబులు నింపుకుంటున్నారు. ఇటీవల మంథని సిడిపివో అవినీతిపైన జిల్లా అధికారులు విచారణ జరుపగా ట్యాంపరింగ్ వ్యవహారం బయటపడినట్లు తెలిసింది. నెలల తరబడి విధులకు హజరుకాని వారికి సంబంధించిన మంత్లి ఆన్‌లైన్ అక్టివిటిలో ట్యాంపరింగ్ చేస్తూ వారికి కేటాయించిన కందిపప్పును బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తున్నారు. ఇదిలా ఉండగా ఇటీవల మంథని సిడిపివోపైన సూపర్‌వైజర్లు జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయగా డిడబ్ల్యువో స్వయంగా ఐసీడీఎస్ కార్యాలయానికి వచ్చి విచారణ చేపట్టారు. ఈ విచారణలో ఆమెపైన పలు విషయాలు బయటికి రాగా వాటిని విచారణ అధికారి ఉన్నతాధికారుల నివేదించారు. ఈ విచారణలోనే కందిపప్పును యాప్ ట్యాంపరింగ్ చేసి నల్లబజారుకు తరలించిన విషయం తెలిసింది. ఈ ట్యాంపరింగ్‌లో కార్యాలయంలో పనిచేసే ఒక ఉద్యోగి హస్తం ఉన్నట్లు తెలుస్తుంది. ఐసీడీఎస్ పరిధిలోని ఒక సూపర్‌వైజర్ 2024 జనవరి మంత్లి ఆన్‌లైన్ అక్టివిటి రిపోర్టును ఫిబ్రవరి 3 తరువాత ట్యాంపరింగ్ చేసి కందిపప్పును నల్లబజారుకు తరలించినట్లు విచారణలో వెల్లడైనట్లు సమాచారం. మంథని ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో జరుగుతున్న అవినీతి వ్యవహారం పైన జిల్లా ఉన్నతాధికారులు మరింత లోతుగా విచారణ జరిపి క్షేత్రస్థాయిలో తనిఖీలు చేస్తే అసలైన అవినీతి పరులు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

## అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్‌గా నిలువనున్న మంథని

- గోదావరిపై వంతెన నిర్మాణానికి రూ.125కోట్లు కేటాయించిన మంత్రి
- వంతెనకు శ్రీపాదరావు వంతెనగా నామకరణం చేయాలి
- మండల కాంగ్రెస్ నాయకులు



**మంథని - ప్రభాతవార్త:** రాబోయే ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలోనే అభివృద్ధికి కేరాఫ్‌గా మంథని నియోజకవర్గం నిలుస్తుందని దీనికి నిదర్శనమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 70రోజుల్లోనే వందల కోట్ల తో నియోజవర్గం అభివృద్ధికి రాష్ట్ర మంత్రి శ్రీధర్‌బాబు శ్రీకారం చుట్టారని రాబోయే రోజుల్లో కోట్లది రూపాయలతో నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మంథని మండల కాంగ్రెస్ ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ అన్నారు. ఆదివారం మంథని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలలో వారు మాట్లాడారు. మంత్రి శ్రీధర్‌బాబు కృషి మేరకు మంథని గోదావరి నదిపైన వంతెన నిర్మాణానికి రూ. 125కోట్లు ప్రభుత్వం మంజూరు చేసిందని ఇక్కడ నిర్మించబోయే వంతెనకు మాజీ స్పీకర్ శ్రీపాదరావు పేరు పెట్టాలని వారు ప్రభుత్వాన్ని కోరారు. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణంతో మంథని ప్రాంతం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఇక్కడ వంతెన నిర్మాణం చేపట్టాలని మంథని ప్రాంత ప్రజలు ఎన్నికల సమయంలో శ్రీధర్‌బాబును కోరగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే గోదావరినదిపై వంతెన నిర్మాణానికి కృషిచేస్తానని చెప్పిన విధంగా ప్రభుత్వఏర్పాటైన 70రోజుల్లోనే వంతెన నిర్మాణానికి రూ.125కోట్లు మంజూరు చేయించారని వారు పేర్కొన్నారు. రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనతి కాలంలోనే మంథనిలో వంద పడకల ఆసుపత్రి మంపూరు అదేవిధంగా పెద్దపల్లి నుండి కాటారం వరకు నాలుగులైన్ల రహదారి దానిని నేషనల్ హైవేగా మార్చేవిధంగా చర్యలు తీసుకున్నారు. అదేవిధంగా నియోజకవర్గానికి ఈజీఎస్ నిధులు సిసి రోడ్ల నిర్మాణానికి రూ. 33కోట్లు మంజూరు చేయించారు. మంథని ప్రజల చిరకాల కోరికగా ఉన్న మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి రూ. 125కోట్లను మంజూరు చేయించారని, కోయ్యూర్ నుండి రుద్రారం వరకు రూ. 20కోట్లు మంజూరు చేయించాడని వారు పేర్కొన్నారు. గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వం మంథని నియోజకవర్గంలో ఏలాంటి అభివృద్ధి చేయలేదని కేవలం బిఆర్ఎస్ నాయకులు మాత్రమే అభివృద్ధి చెందారని వారు అన్నారు. రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ నాయకుల దిమ్మతిరిగే అభివృద్ధిని తమ నాయకులు మంత్రి శ్రీధర్‌బాబు చేసి చూపిస్తాడని వారు అన్నారు. మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణాని రూ. 125కోట్లు మంజూరు చేసినందుకు మంథని ప్రజల పక్షాన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో కిసాన్‌సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్‌రెడ్డి, జిల్లా ప్రధానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి కుడుదుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాంరాజశేఖర్, నాయకులు ఎరుకల ప్రవీణ్, సింగారపు కిష్టయ్య, లైశెట్టి రాజు, ఎజాజ్, ఐసన్, మద్దెల రాజయ్య, మంథని సత్యం, యెల్మంకి వంశీ, గుండా రాజు, గణేష్, దొరగొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సింగల్ విండో డైరెక్టర్ల వ్యవహారం

- సిఈఓ మెడకు బిగిస్తున్న ఉచ్చు - డైరెక్టర్‌ల పదవులు కొల్పోయే అవకాశం




**చందుర్తి, ప్రభాతవార్త:** చందుర్తి సింగల్ విండో డైరెక్టర్లు వ్యవహరిస్తున్న తీరు సంఘం ముఖ్య కార్యనిర్వహణ అధికారి మెడకు ఉచ్చు బిగించే ప్రమాదం నెలకొంది. సంఘం డైరెక్టర్లు నాలుగు సంవత్సరాల క్రితం 7లక్షలకు పైగా ఎరువుల బస్తాలు తీసుకొని, నేటికీ సంఘానికి అట్టి డబ్బులు చెల్లించకపోవడంతో ఈ వ్యవహారం సిఈవో మెడకు ఉచ్చు బిగిస్తుంది. సహకార సంఘం ద్వారా ఎరువుల విక్రయం చేపట్టగా, కొంత మంది డైరెక్టర్లు తమ రాజకీయ పలుకుబడితో ఎరువుల బస్తాలను తీసుకు వెళ్లి సంఘానికి డబ్బులు చెల్లించకపోవడంతో ఇటీవల జరిగిన ఆడిట్‌లో ఈ తతంగం బయటపడింది. సహకార సంఘంలో జరుగుతున్న ఎరువుల అవినీతి అక్రమాల బాగోతం ఫిబ్రవరి 10వ తేదీన వార్త దినపత్రిక కరీంనగర్ ఎడిషన్‌లో ప్రచురణ కాగా, జిల్లా కలెక్టర్, జిల్లా సహకార శాఖ అధికారులు సీరియస్‌గా స్పందించి, వెంటనే ఎరువుల బస్తాల డబ్బులు చెల్లించాలని, లేనిపో చట్టపరమైన చర్యలు చేపడుతామని అధికారులు హెచ్చరించారు. దీంతో సీఈవో సంఘం డైరెక్టర్‌లపై తీవ్ర ఒత్తిడి చేయడంతో రేపు... మాపు డబ్బులు చెల్లిస్తామని కాలయాపన చేయడంతో ఈ అవినీతి బాగోతం బయట పడి 15 రోజులు అయితున్నప్పటికీ నేటికి సంఘం డైరెక్టర్ల నుంచి ఎలాంటి స్పందన రాకపోవడంతో జిల్లా సహకార సహాయ రిజిస్ట్రార్ అరుణ్ జ్యోతి చందుర్తి సహకార సంఘాన్ని ఐదు రోజుల క్రితం సందర్శించి, డైరెక్టర్లు డబ్బులుచెల్లించాలని, లేకపోతే శాఖపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడంతో సిఈవో ఈ నెల 25వ తేదీలోపు డబ్బులు చెల్లిస్తామని లిఖిత పూర్వకంగా రాసిచ్చారు. సోమవారం డబ్బులు చెల్లించకపోతే జిల్లా సహకార అధికారులు డైరెక్టర్లపై... లేదా సిఈవోపై శాఖపరమైన చర్యలు తీసుకునేందుకు సిద్ధమయ్యారు. రామన్నపేట సింగల్ విండో డైరెక్టర్ అందరూ డైరెక్టర్‌ల కన్న ముందు ఎరువుల బస్తాలు తీసుకున్నాడని, ఆ డైరెక్టర్ చెల్లిస్తే మేం చెల్లిస్తామని మిగతా డైరెక్టర్లు మొండికేశారు. సహకార సంఘానికి నాలుగు సంవత్సరాలుగా బకాయిపడ్డ డబ్బులు చెల్లించడంలో జాప్యం చేస్తున్న డైరెక్టర్లను పదవీ నుంచి తొలగించేందుకు అధికారులు సిద్ధమైనట్లు తెలుస్తుంది. ఏది ఏమైనా ఏడు లక్షల రూపాయల రైతుల డబ్బులు డైరెక్టర్లు సొంతానికి వాడుకోవడంపై సహకార సంఘం డైరెక్టర్‌లపై విమర్శలు తలెత్తుతున్నాయి. ఎరువుల బస్తాల డబ్బుల వ్యవహారం ఎవరి మెడకు చుట్టుకుంటుందోనని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సహకార బ్యాంకులను కాపాడుకోవాల్సిన బాధ్యత రైతులదే

- ప్రజాప్రభుత్వంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తాం
- మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ




**తిమ్మాపూర్,ప్రభాత వార్త:** బ్యాంకులను జాతీయకరణ చేసి రైతులందరికి అందుబాటులోకి తెచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామంలో ప్రాథమిక సహకార సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన గోదాం, రైతు సేవ కేంద్రం నూతన భవనాన్ని ముఖ్యఅతిధిగా హాజరై ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా నుస్తూలాపూర్ సొసైటీ చైర్మన్ గుజ్జుల రవిందర్ రెడ్డి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వ్యవసాయ సహకార సంఘాలను తీసుకవచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. 2004లో రైతులకు పూర్తిగా రుణమాఫీ కాంగ్రెస్ పార్టీ చేసిందన్నారు. బ్యాంకులను జాతీయకరణ చేసి అందరికి అందుబాటులోకి తీసుకచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో నుస్తూలాపూర్ సహకార సంఘం ప్రథమ స్థానంలో ఉండటం ఎంతో గొప్ప విషయమన్నారు. సీ.ఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు, ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని, ఇప్పటికే రెండు హామీలు అమలులో ఉన్నాయని మరో రెండు హామీలను కూడా ఈనెల 27 నుండి అమలు చేస్తామని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారన్నారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ గుజ్జుల రవిందర్ రెడ్డి, పాలక వర్గ సభ్యులు, ప్రత్యేక అధికారి సురేందర్ రెడ్డి, యంపీడీఓ అజయ్‌కుమార్, కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గోగూరి నర్సింహారెడ్డి, ప్రజాప్రతినిదులు, కాగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎఐటియుసి కృషి ఫలితంగానే సింగరేణి ప్రమాదాలకు గురైన కార్మికుల కుటుంబాలకు నష్టపరిహారం



**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఎఐటియుసి కృషి ఫలితంగా సింగరేణి కార్మికులు ప్రమాదవశాత్తు గనిలో కానీ, బయట కానీ ప్రమాదవశాత్తు మరణిస్తే కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వారు నేడు హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ఎదుట యాజమాన్యంతో ఒప్పందం చేసుకునేందుకు అంగీకరించారని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఒక ప్రకటనలో తెలిపారు. 3 సంవత్సరాల క్రితం ఎస్ఆర్‌పి 3 గని ప్రమాదం జరిగి 4 కార్మికులు మరణిస్తే ఎఐటియుసి ఆధ్వర్యంలో కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేయడం, ఎఐటియుసి నాయకత్వం పలు దఫాలుగా యాజమాన్యాన్ని, అన్ని బ్యాంకులను కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని డిమాండ్ చేయడం ద్వారా యూనియన్ బ్యాంక్ ఆఫ ఇండియా మాత్రమే ప్రమాదవశాత్తు సింగరేణి కార్మికుడు చనిపోతే 70లక్షల రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారని, అదేవిధంగా ఆ కార్మికులకు 70లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించారని తెలిపారు. ఆ తరువాత ఆసిఫాబాద్ రెస్క్యూ సభ్యులు ఇద్దరు మరణిస్తే వారికి కూడా 70లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించారని, కానీ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి పలు దఫాలుగా బ్యాంక్ అధికారులతో చర్చించి కోటి రూపాయలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరడం ద్వారా కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందు యూనియన్ బ్యాంక్ రేపు ఒప్పందం చేసుకుంటున్నారని, అంతేగాకుండా ప్రతి సంవత్సరం 274 రూపాయలు అదనంగా చెల్లిస్తే మరో 30లక్షలు చెల్లించేందుకు అంగీకరించారని, మొత్తం ఒక కోటి 30లక్షల రూపాయలు ఇచ్చేందుకు అంగీకరించారని ఈ సందర్భంగా తెలిపారు. సింగరేణిలోని కార్మికులు ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సిలో కూడా ఖాతాదారులుగా ఉన్నారని, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ అధికారులు కూడా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మాదిరిగా కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇచ్చేందుకు అంగీకరించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. లేకపోతే సింగరేణి కార్మికులు ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి ఖాతాలను యుబిఐ బ్యాంక్‌కు బదిలీ చేసుకుంటారని అన్నారు. మిగతా ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి, గ్రామీణ బ్యాంక్ అధికారులు కూడా కోటి రూపాయల ఎక్స్‌గ్రేసియా చెల్లించాలని, వారు కూడా చెల్లించేలా కృషి చేస్తామని అన్నారు. సింగరేణి కార్మిక సోదరులు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి చేసిన కృషిని గమనించాలని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిదారులను నేరుగా కలవండి

**- మోడీ ప్రభుత్వానికి అండగా నిలిచేలా కృషి చేయండి**

**- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి కొల్లి మాధవి**




**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** పదేళ్ల బీజేపీ ప్రభుత్వ పాలనలో అనేక ప్రజా అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు ప్రజలకు చేరాయని, సంక్షేమ పథకాలు అందుకున్న లబ్ధిదారులను బీజేపీ శ్రేణులు నేరుగా కలిసి మోడీ ప్రభుత్వానికి మద్దతుగా, అండగా నిలిచేలా తగిన కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, లాబార్థి సంపర్క్ అభియాన్ రాష్ట్ర కన్వీనర్ కొల్లి మాధవి అన్నారు. ఆదివారం కరీంనగర్‌లోని రేకుర్తి మహాలక్ష్మి గార్డెన్‌లో కరీంనగర్ పార్లమెంట్ కార్యాశాల లాబార్థి సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. 2014 కంటే ముందు, ఆ తర్వాత అనే విధంగా భారతదేశం మారిందని, మోడీ ప్రభుత్వ సాహోసిత నిర్ణయాలు, పాలన విధానాలతో దేశం బలమైన శక్తిగా అవతరించిందన్నారు. మోడీ ప్రభుత్వం అందజేస్తున్న పథకాలు మోడీ గ్యారంటీ పథకాలుగా మారాయని, వీటితో అనేక మంది లబ్ధి పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసనసభ్యులు ఆరెపల్లి మోహన్, జిల్లా ప్రధాన కార్యదర్శులు బత్తుల లక్ష్మీనారాయణ, మాడ వెంకటరెడ్డి, గోపి, లాబార్థి సంపర్క్ అభియాన్ ప్రోగ్రాం కరీంనగర్ రాజన్న సిరిసిల్ల జిల్లా కన్వీనర్లు రంగు భాస్కరాచారి, మల్లికార్జున్, అసెంబ్లీ దూబాల శ్రీనివాస్, ముత్యాల జగన్ రెడ్డి, గౌతం రెడ్డి, శ్రవణ్, దండు కొమరయ్య తదితరులు పాల్గొన్నారు.

# సివిల్ సర్వీసెస్ శిక్షణపై అవగాహన సదస్సు



**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:** సివిల్ సర్వీసెస్ శిక్షణ పొందడానికి పేద, మధ్య తరగతి, ఉన్నత కుటుంబాల్లోని విద్యార్థుల్లో ఎలాంటి తారతమ్యాలు లేవని, ఆత్మ నిబ్బరంతో కష్టపడి చదివినట్లయితే ప్రతి విద్యార్థి అనతికాలంలో అనుకున్న లక్ష్యం సాధించగలుగుతారని నారాయణ సివిల్స్ అకాడమీలో శిక్షణ పొంది కరీంనగర్ జూనియర్ సివిల్ జడ్జీగా బాధ్యతలను నిర్వహిస్తూ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన దామెర్ల ప్రీతి విద్యార్థులను, తల్లిదండ్రులను ఉద్దేశించి నారాయణ సివిల్స్ అకాడమీలోని శిక్షణ యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణ సివిల్స్ అకాడమి డీన్ ఏ.మనోజ్‌కుమార్, ఏజీఎం సింగారెడ్డి, ప్రిన్సిపాల్ మంజుల రెడ్డి, కరీంనగర్ నారాయణ జూనియర్ కళాశాల, ఏజీఎం ఎస్.తిరుపతి, అసోసియేట్ డీన్ కె.రమేష్‌రెడ్డి, ప్రిన్సిపాల్ ఆర్.సీతారామరాజు, కరీంనగర్ నారాయణ ఉన్నత పాఠశాల ప్రిన్సిపాల్ భాస్కర్ రెడ్డి, అధ్యాపక బృందం, మార్కెటింగ్ ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మానస ఎక్సలెన్స్‌లో ఘనంగా పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు







**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని మానస స్కూల్‌లో ఆదివారం రోజున పదవ తరగతి విద్యార్థులకు 9వ తరగతి విద్యార్థులచే వీడ్కోలు పార్టీ ఫేర్వెల్ సెలబ్రేషన్స్ ఉత్సాహం 24 పేరిట నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగిత్యాల జిల్లా జెడ్పి ఛైర్‌పర్సన్ దావ వసంతసురేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ భోగ శ్రావణి, జగిత్యాల మండల విద్యాధికారి గాయత్రి, పిజిహెచ్‌ఎం నీరజ, పిఆర్టీయు ప్రెసిడెంట్ వడ్నాల రాజశేఖర్, ప్రభుత్వ ఉపాధ్యాయుల మద్దెల సరోజన, ఎస్టీటీ ఉపాధ్యాయురాలు అనిత, జగిత్యాల జిల్లా ట్రాస్మా ప్రెసిడెంట్ బోయినపల్లి శ్రీధర్‌రావులు విచ్చేసి పదవ తరగతి విద్యార్థులకు బోర్డు పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించుటకు వారివారి విలువైన సలహాలు సూచనలు అందించడం జరిగింది. ఈ సందర్భంగా దావ వసంత మాట్లాడుతూ విద్యార్థులు ఎలాంటి ఒత్తిడి లేకుండావార్షిక పరీక్షలు బాగా రాయాలని విజయం సాధించాలని అందరూ 10 జిపిఎ సాధించాలని ఆకాంక్షించారు. అంతే కాకుండా ఈ సందర్భంగా ప్రత్యేకంగా అన్ని మతాలు ఒకటే అనే సదుద్దేశ్యంతో ఎస్ఎస్‌సి విద్యార్థులకు హిందు మత పెద్దలు సురేష్ శర్మ, క్రైస్తవ మత పెద్దలు ప్రభు చరణ్, ముస్లిం తమ పెద్దలు మౌలి మహమ్మద్ మోబిన్‌చే విద్యార్థులకు వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించుటకు ఆశీర్వచనాలు ఇప్పించడం జరిగింది. విద్యార్థులను ఉత్సాహపరిచేందుకు ప్రముఖ ఫోక్‌సింగర్ జానపద గాయకులు గద్దం రమేష్, తల్లిదండ్రుల గురించి అమ్మనాన్న గురువుల విలువను తెలియజేస్తూవారు ఆలపించిన గానం విద్యార్థులను ఎంతగానో ఉత్సాహ పరుస్తూ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ రజితరావు, కార్యక్రమానికి విచ్చేసిన అతిథులను తల్లిదండ్రులు అందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తూ పదవ తరగతి విద్యార్థులు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు హరిచరణ్‌రావు, మౌనికరావు, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే వద్దకు చేరిన సమ్మక్క హుండీ పంచాయతీ



**పాలకుర్తి, ప్రభాత వార్త:** పాలకుర్తి మండలం ఈసాలతక్కళ్లపల్లి గ్రామ సమ్మక్క సారలమ్మ జాతర హుండీ లెక్కింపు విషయంలో వివాదం ఏర్పడింది. నాయకుల్లో సమన్వయం కొరవడంతో హుండీల పంచాయతీ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ ఠాగూర్ వద్దకు చేరింది. గత కొన్ని సంవత్సరాలుగా ఈసాలతక్కళ్లపల్లి, కొత్తపల్లి, రామారావుపల్లి మూడు గ్రామాలు కలిసి జాతర నిర్వహిస్తున్నారు. హుండీల ద్వారా వచ్చిన ఆదాయంను ఈసాలతక్కళ్లపల్లి 50 శాతం, మిగతా 50 శాతం రెండు గ్రామాలు 25 శాతం చొప్పున వచ్చే హుండీ ఆదాయంలో తీసుకునే విధంగా గతంలో ఒప్పందం కుదుర్చుకున్నారు. కానీ జాతర నిర్వహణ ముందు నుంచే మూడు గ్రామాల మధ్య వివాదాలు నెలకొన్నాయి. బసంత్ నగర్ ఎస్ఐ స్వామి మూడు గ్రామాలకు చెందిన వారితో జాతర నిర్వహణ విషయంలో ఎలాంటి వివాదాలు జరగకుండా సమన్వయ పర్చి ప్రశాంతంగా జాతరను నిర్వహించారు. ఆదివారం హుండీ ఆదాయం లెక్కింపు విషయంలో మూడు గ్రామాల మధ్య విభేదాలు తలెత్తాయి. దీంతో హుండీ లెక్కింపు నిలిచిపోయింది. ఎలాంటి తగదాలు జరగకుండా బసంత్ నగర్ ఎస్ఐ హుండీలను పోలీస్ స్టేషన్ కు తరలించి భద్రపరిచారు. హుండీల విషయంలో గ్రామస్థులతో చర్చలు జరుపుతున్నారు.

# కరీంనగర్ వార్త



## బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా గుగులోతు శ్రీకాంత్ నాయక్

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శిగా కరీంనగర్‌కు చెందిన గుగులోతు శ్రీకాంత్ నాయక్ నియామకాన్ని ఆదివారం ఎస్టీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ జె.కళ్యాణ్ నాయక్ నియామకపు ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా గుగులోతు శ్రీకాంత్ నాయక్ మాట్లాడుతూ.. ఎస్టీ మోర్చా రాష్ట్ర కమిటీ నూతన కార్యవర్గంలో తనకు అవకాశం కల్పించిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డిలకు, సహకరించిన బీజేపీ జిల్లా నాయకత్వానికి, శ్రేణులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. తనపై నమ్మకంతో ఎస్టీ మోర్చా కార్యదర్శి పదవి అప్పగించినందుకు మోర్చా బలోపేతానికి, బీజేపీ పటిష్టత కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు.

## మోడల్ స్కూల్ ప్రవేశాల దరఖాస్తు గడువు పెంపు


**- ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్**



**చిగురుమామిడి, ప్రభాతవార్త :** చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ మోడల్ స్కూల్‌లో ప్రవేశాల కొరకు 2024-25 విద్యా సంవత్సరానికి గాను 6నుండి 10వ తరగతుల్లో అడ్మిషన్స్ నిమిత్తం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవటానికి మార్చి నెల 2వ తేదీ వరకు గడువు పొడగించినట్లు ప్రిన్సిపాల్ కొడిమ్యాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. వీరు మాట్లాడుతూ ఆన్‌లైన్ దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు ఆయా తరగతుల్లో సీట్లు పొందటానికి ఏప్రిల్ 7న జరిగే మోడల్ స్కూల్ ప్రవేశ పరీక్ష రాసిన పిమ్మట ర్యాంకుల ఆధారంగా సీట్లు భర్తీ చేయనున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. 6వ తరగతిలో చేరగోరు విద్యార్థులకు 100 సీట్లు ఉంటాయని, 7,8,9,10 తరగతుల్లో మాత్రం ఖాళీ అయి, మిగులు సీట్లకు అవకాశం ఉంటుందని, కచ్చితంగా సీటు పొందగోరు విద్యార్థులు ప్రవేశ పరీక్ష రాసి ఉండి ర్యాంకు అర్హత కలిగి ఉండాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మోడల్ స్కూల్లో చదివే విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో నాణ్యమైన విద్యతో బాటు అన్ని వసతులను ప్రభుత్వం అందజేస్తుంది కాబట్టి సీట్లు పొందటానికి విద్యార్థులకు గట్టి పోటీ ఉంటుంది.

## బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

**కోరుట్ల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త :** బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు మోరపెల్లి సత్యనారయణ కోరారు. కోరుట్ల పట్టణంలో సంకల్ప యాత్ర పోస్టర్‌ను నిజామబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ రమణి, రుద్ర శ్రీనివాస్‌లో కలిసి ఆవిష్కరించారు. సంకల్ప యాత్రలో రాష్ట్ర అధ్యక్షులు కిషన్‌రెడ్డి పాల్గొంటారని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బింగి వెంకటేష్, యాదగిరి బాబు, మున్సిపాల్ పార్టీ ఫ్లోర్ లీడర్ మాడవేని నరేష్, నాయకులు తుకారాం గౌడ్, పంచర్ విజయ్ కుమార్, యాదగిరి బాబు, జగదీశ్వర్, లక్ష్మీనారాయణ, సుధావేని మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# మత్స్యకారులు... వ్యాపారవేత్తలుగా ఎదగాలి

- మహిళా సాధికారత.. పటిష్టం కావాలి.. రాష్ట్ర ఫిషరీస్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్





**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మత్స్యకారుల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు మత్స్యకారుల కుటుంబాలలో జీవన పరిణామాలు పెంపొందించేందుకు చేపలు పట్టే మత్స్యకారులే స్వతహాగా వ్యాపార వేత్తలుగా మారి వారు పడిన శ్రమకు తగిన ఫలితం దక్కేవిధంగా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి మత్స్యసంపద యోజన (పిఎంఎంఎస్వై) పథకం పేరుతో మత్స్యకారుల కుటుంబాలను అందులో ముఖ్యంగా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి జాతీయస్థాయిలో గుర్తింపు కల్గిఉన్న స్మాల్ ఫార్మర్స్ అగ్రి బిజినెస్ కన్సార్జియం (ఎస్ఎఫ్ఎసి) ప్రముఖ సంస్థను కేంద్ర మత్స్యశాఖ ఇందుకోసం ఎంపిక చేసిందని, రాష్ట్ర ఫిషరీస్ సంస్థ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలంలో అతిపెద్ద మత్స్య పారిశ్రామిక సహాకార సంఘం చెల్పూర్ గ్రామంలో పెద్దమ్మతల్లి ఆలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు రాష్ట్ర నాయకులు పిట్టల రవీందర్ ముఖ్య అతిథిగా హజరైయ్యారు. మత్స్య సహాకార సంఘం అధ్యక్షులు గొడుగు సమ్మయ్య అధ్యక్షతన మహిళలు, పురుషులు రెండు వందలకు పైగా హజరైయ్యారు. ఈ సందర్బంగా మత్స్యకారుల కుటుంబాలు సమాజంలో నాటి నుండి నేటి వరకు ఆశించిన మేర ఆర్థికంగా ఎదగలేక పోవడానికి గల కారణాలను రేపు ముందడుగు దిశగా సాగాడానికి పిట్టల రవీందర్ అనేక సూచనలు చేసారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ఈ సంక్షేమ పథకాలను రాష్ట్రంలో అమలు చేయడానికి ప్రకృతి పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నదని, ఈ సంస్థలో మత్స్యకారుల కుటుంబాలకు చెందిన 18సంవత్సరాలు పైబడి.. 60 సంవత్సరాల లోపు ఉన్న మహిళలు, పురుషులు రెండు వందల రూపాయల సభ్యత్వ రుసుం చెల్లించి ముందు సభ్యులుగా చేరాలని ఆయన సూచించారు. ఇప్పటికే ప్రాథమిక మత్స్య సహాకార సంఘాలలో సభ్యులుగా ఉన్నవారు సైతం ఈ కంపెనీలలో వాటాదారులుగా చేరేందుకు అవకాశం ఉందన్నారు. మత్స్య రైతుల యాజమాన్య కంపెనీలో సభ్యులుగా చేరడానికి ప్రతి సభ్యుడు తమ వాటాధనంగా 2000రూపాయలు చెల్లించాలని ఆ వాటాధనానికి సంబంధిత కంపెనీ ద్వారా బ్యాంకు షేర్ సర్టిఫికేట్ జారీ చేయడం జరుగుతుందని ఫిషరీస్ మాజీ చైర్మన్ పిట్టల రవీందర్ వెల్లడించారు. ముఖ్యంగా మత్స్య సహాకార కుటుంబాలలో మహిళలు ఆర్థికంగా చితికిపోయి, ఎదుగు ఒదుగు లేకుండా వెనుకబడి ఉన్నారని, మహిళ మత్స్యకారులను ఆర్థిక సాధికారత సాధించే దిశగా వారికి చేయుతనిచ్చేందుకు ఈ కేంద్ర ప్రభుత్వం పలు రకాలుగా సబ్సిడిలను మహిళలకు అందజేస్తుందన్నారు. మహిళల సంఘటిత శక్తితో మత్స్యకారుల కుటుంబాలలో ఆర్థిక ప్రగతి ఇమిడి ఉంటుందని ఆయన అన్నారు. 2021లో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు పర్చినప్పటికి తెలంగాణ రాష్ట్రంలో అమలు జరగలేదన్నారు. ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం మత్స్యకారుల కుటుంబాల కోసం పెద్ద మొత్తంలో ఆర్థిక వనరులను కేటాయించిందని, ఇందులోని సభ్యులు తమవంతుగా వాటాధనాన్ని చెల్లించి, స్వయం ప్రతిపత్తితో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని ద్విగిజయంగా నడుపుకునే అవకాశం ఉంటుందని, ప్రతి సభ్యునికి 5లక్షల ప్రమాదభీమా సదుపాయాన్ని పొందేందుకు సభ్యులు అర్హత కల్గి ఉంటారన్నారు. చెల్పూర్ మత్స్య సహాకార సంఘంలో 500మందికి పైగా సభ్యులు నమోదు కావాలని రవీందర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి పర్యావరణ సంస్థ ఆర్గనైజర్ శ్రీమతి గంగాభవని, మత్స్య సహాకార సంఘం ఉపాధ్యక్షులు తిప్పరవేని చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శి బొగ్గుల కుమార్, పాలక వర్గ సభ్యులు బొగ్గుల సారయ్య, గొడుగు రాజశేఖర్, బండారి నర్సయ్య, బండారి మొగిలి, బొల్లవేని కొమురయ్య, బండి కుమార్‌లతో పాటు వందలాది మంది మహిళలు, పురుషులు పాల్గొన్నారు.

## చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలి

- గీత కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు జైహింద్

**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** చట్టసభల్లో బిసిలకు 50శాతం రిజర్వేషన్ కల్పించాలని జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాలను కలుపుకుపోతామని, సర్వాయి పాపన్న గీతా కార్మిక సంఘం జాతీయ అధ్యక్షులు పంజాల జైహింద్ గౌడ్ అన్నారు. ఆదివారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మండలం పెద్దపాపయ్యపల్లి గ్రామంలో సర్వాయి పాపన్న విగ్రహాన్ని జైహింద్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్బంగా జాతీయ నాయకులు జైహింద్ మాట్లాడుతూ బహుజన రాజ్యం కావాలన్నారు ఆ మహానీయుడు సర్వాయి పాపన్న.. ఆయన చరిత్రను ప్రతి ఒక్కరు తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. సర్వాయి పాపన్న జీవిత చరిత్రను తెలంగాణ ప్రభుత్వం పాఠ్యపుస్తకాలలో పాఠ్యాంశంగా రూపొందించాలని ఆయన విజ్ఞప్తి చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా గ్రామాగ్రామాన సర్వాయి పాపన్న విగ్రహాలను ఏర్పాటు చేయాలని జైహింద్ విజ్ఞప్తి చేసారు. ఈ సందర్బంగా జైహింద్ గౌడ్ గీతా కార్మిక సంఘాల నాయకులు ఘనంగా



సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం జాతీయ ఉపాధ్యక్షులు పరిటాల రవి ఈ గ్రామానికి విగ్రహాన్ని అందించారు. మాటూరి శ్రీనివాస్‌గౌడ్, కలర్ సత్యం, దశరథం, ఐలయ్య, శ్రీనివాస్, అశోక్, రవిలతో పాటు పలువురు గీతా పారిశ్రామిక సహాకార సంఘం నాయకులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు


- జమ్మికుంట సిఐ వరగంటి రవి

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల నుండి అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జమ్మికుంట సిఐ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన పలువురు ఇసుక ట్రాక్టర్ యజమానులను పోలీస్ స్టేషన్‌కు పిలిపించి వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సందర్బంగా సిఐ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక తరలిస్తూ అడ్డుకుంటున్న పోలీస్ సిబ్బంది విధులకు ఆటంకం కలిగించిన విలాసాగర్ గ్రామానికి చెందిన కొలిపాక శ్రీనివాస్ అనే వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు సిఐ తెలిపారు. గతంలో క్రిమినల్ కేసు నమోదైన వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఆయన ఈ సందర్భంగా అక్రమ ఇసుక రవాణాదారులను హెచ్చరించారు. ఇసుక కావాల్సిన వారు ప్రభుత్వ నిబంధనల మేరకు మీ సేవలో డబ్బులు చెల్లించి ఇసుక రీచ్‌ల నుండి తెప్పించుకోవాలని, అక్రమ ఇసుక రవాణాలను ప్రోత్సహించవద్దని ఆయన మండల ప్రజలకు తెలిపారు.



## గ్రామ దేవతల ప్రతిష్ట మహోత్సవంలో
# పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్

**వీణవంక, ప్రభాత వార్త:** వీణవంక మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో శనివారం నుండి కొనసాగుతున్న బొడ్రాయి మహోత్సవంలో భాగంగా రెండవ రోజైనా ఆదివారం వేద పండితుడు జగదీశ్వర శర్మ ఆధ్వర్యంలో కుంకుమ పూజలు నిర్వహించగా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొనగా పూజలు వైభవంగా జరిగాయి. కాగా హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హజరై గ్రామ దేవతల ప్రతిష్టలో పాల్గొనగా వేద పండితుడు జగదీశ్వర శర్మ ప్రత్యేక పూజలు చేయించారు. ఈ కార్యక్రమంలో పిసిసి మెంబర్ కర్ర భగవాన్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శరత్ రెడ్డి, గాజుల రాజయ్య తో పాటు గ్రామ మాజీ సర్పంచ్ గాజుల ప్రసన్న, గ్రామస్థులు పాల్గొన్నారు.



# హుజూరాబాద్ వార్త



## చక్రతీర్థంతో ముగిసిన షోడోశ బ్రహ్మోత్సవాలు

- శ్రీ వెంకటేశ నామస్మరణతో.. మారుమ్రోగిన జమ్మికుంట పట్టణం



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** కలియుగ ప్రత్యేక్ష దైవంగా.. భక్తుల పాలిట కొంగు బంగారంగా విరాజిల్లుతున్న జమ్మికుంట పట్టణంలోని శ్రీ పద్మావతి గోదాసమేత శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయంలో గత 5రోజులుగా షోడోశ బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఆదివారం చక్రతీర్థం స్వామి వారి ఉత్సవాలు ముగిసాయి. ఆదివారం రోజున ఉదయం గోపూజ అనంతరం సుప్రభాతసేవ, నివేదనగోష్టి, యాగశాలలో చతుస్థానార్చన, ఉత్సవ పరిసమాప్తి హోమంలు, మహాపూర్ణాహుతి, బలిహరణం, చక్రస్నానం కన్నుల పండుగగా నిర్వహించారు. ఆశేశంగా తరలివచ్చిన భక్తజనుల సమక్షంలో ఆలయ పాలకవర్గ నిర్వాహకులు ముక్క జితేందర్‌గుప్తా, మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వర్‌రావు ఆధ్వర్యంలో పుష్కరినిలో చక్రస్నానం కన్నుల పండుగగా నిర్వహించారు. నిత్యం పట్టణంతో పాటు గ్రామాల నుండి తరలివచ్చిన వేలాదిలాది మంది భక్తులు ఓం నమో వెంకటేశాయ అన్న నామస్మరణతో జమ్మికుంట పట్టణం మారుమ్రోగిపోయింది. ఆలయ ప్రధానార్చకులు డింగరి హరికృష్ణమాచార్యులు, డింగరి వేణుగోపాలచార్యులు, వరుణ్ శర్మ, సీతారామశర్మ, విష్ణుశర్మల ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవ కాంకర్యాలు అంబరాన్నంటే సంబరంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలలో విశ్వనాథుని కిషన్, జుగురు సదానందం, శీలం శ్రీనివాస్, ప్రభాకర్ రావు, డాక్టర్ సురేష్‌బాబు, పుల్లూరి శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాలకవర్గ సభ్యులు మహిళలు స్వామి వారి సేవల్లో పాలుపంచుకున్నారు.

## కరాటే చాంపియన్ షిప్ పోటీలలో
# హుజూరాబాద్ విద్యార్థుల ప్రతిభ



**జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూర్ పట్టణంలోని ఇండోర్ స్టేడియంలో ఆదివారం జరిగిన సౌత్ ఇండియా నేషనల్ కరాటే చాంపియన్షిప్ 11 సంవత్సరాల విభాగంలో కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ పట్టణానికి చెందిన కరాటే మాస్టర్ ఎస్‌కె జలీల్ ఆధ్వర్యంలో కరాటే శిక్షణ పొందిన ఇద్దరు విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబర్చి మొదటిస్థానంలో నిలిచినట్లు జలీల్ తెలిపారు. ప్రతిభ చాటిన వారిలో 11 సంవత్సరాల విభాగంలో మహ్మద్ లతీఫ్‌బాబా హాటాస్ గోల్డ్ మెడల్ సాధించగా, సౌత్ ఇండియా నేషనల్ కరాటే చాంపియన్షిప్ పోటీలలో షాదుల్లా బాబా, లతీఫ్‌బాబాలు ప్రతిభ కనబర్చి మెడల్స్ సాధించినట్లు ఎస్‌కె జలీల్ తెలిపారు. కరాటే చాంపియన్షిప్ పోటీలలో బహుమతులు సాధించిన విద్యార్థులను, కరాటే మాస్టర్‌ను మండల విద్యాధికారి గొట్టె జమదాగ్ని, మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షుడు ఖలీల్ హుస్సేన్, ఉప్పు శ్రీనివాస్, మహ్మద్ అలీం, చంద్రశేఖర్, రాజేష్‌లు అభినందనలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** జమ్మికుంట మండలంలోని కోరపల్లి గ్రామానికి చెందిన ఎండి ముస్తఫా శనివారం అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న పిఎంకె ఫౌండేషన్ వ్యవస్థాపకులు పల్లె ప్రభాకర్ గౌడ్ మృతుని కుటుంబానికి రూ. 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం పిఎంకే ఫౌండేషన్ నిర్వాహకుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ నిర్వాహకులు పల్లె రవి గౌడ్, గండి రంజీత్ కుమార్ గౌడ్, గిరవేన రాజయ్య యాదవ్, తాటిగంటి వీరస్వామి, మొగిలిపాక లక్ష్మణ్ గౌడ్, గండి యాదగిరి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# రామగుండం అభివృద్ధికి రూ.126 కోట్ల నిధులు

- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబులకు పాలాభిషేకం
- పదేళ్ల తరువాత భారీగా నిధులు కేటాయించిన ప్రభుత్వం
- ఆనందంతో చౌరస్తాలో పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



*గోదావరిఖని, ప్రభాతవార్త.*

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం భారీగా 126 కోట్ల రూపాయలు కేటాయించింది. రామగుండం నియోజక వర్గానికి ఈ సారి దమ్మున్న లీడర్ ఎంఎస్ రాజ్‌ఠాకూర్ ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు గనుక ఇంత పెద్ద మొత్తంలో 126 కోట్ల రూపాయలు తీసుకు రాగలిగిండని కాంగ్రెస్ పార్టీ నాయకులు అమితానందంతో అన్నారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్‌కు 126 కోట్ల రూపాయలను కేటాయించడాన్ని హర్షిస్తూ మంత్రి శ్రీధర్‌బాబు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు.

రామగుండం మున్సిపల్ అభివృద్ధి కొరకై రూ.126 కోట్లలో సిఎం గ్రాంట్స్ రూ.10 కోట్లు, డిఎంఎఫ్‌టి నుంచి రూ.16 కోట్లు, మున్సిపల్ గ్రాంట్స్ కింద రూ.100 కోట్లు మంజూరు చేయించి, మొత్తం 126 కోట్ల రూపాయలు కేటాయించడం పట్ల రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆదివారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ గోదావరిఖని పట్టణ అధ్యక్షులు తిప్పారపు శ్రీనివాస్ ఆధ్వర్యంలో వారి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ అధ్యక్షులు బొంతల రాజేష్‌తోపాటు సీనియర్ కాంగ్రెస్ నాయకులు కాల్వ లింగస్వామి, కార్పొరేటర్ మహంకాళి స్వామి హాజరై మక్కాన్‌సింగ్, శ్రీదర్‌బాబు, రేవంత్ రెడ్డి చిత్ర పటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాల కాలంలో రామగుండం ప్రాంతాన్ని బిఆర్ఎస్ పాలకులు నిర్వీర్యం చేశారని, కేవలం పేపర్‌లలో ప్రకటనలకు పరిమితై అంకెల గారడి చేశారని బిఆర్ఎస్ పార్టీ నాయకులను విమర్శించారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ప్రజా పాలన రూ.126 కోట్లు రామగుండం అభివృద్ధికి మంజూరు చేయించిన ఘనత కాంగ్రెస్ పార్టీది, ఎమ్మెల్యే రాజ్‌ఠాకూర్‌కు దక్కిందని అన్నారు. ఎన్నికల్లో మక్కాన్‌సింగ్ గెలిస్తేఏమి చేయడని బిఆర్ఎస్, బిజెపి నాయకులు ప్రచారం చేశారని, కానీ మక్కాన్‌సింగ్ గెలిస్తేం ఏం చేస్తాడన్న దానికి ఇది నిదర్శనమని అన్నారు. వంద రోజుల్లో రూ.126 కోట్లు తీసుకు వచ్చిన మక్కాన్‌సింగ్ రాబోయే ఐదేళ్లలో ఎన్ని నిధులైనా తీసుకు వచ్చిన రామగుండంను అభివృద్ధి చేస్తాడనే నమ్మకం ఏర్పడిందని అన్నారు. ఈ ప్రాంతంలో నిరుద్యోగ సమస్యను తొలగించేందుకు, రామగుండానికి పూర్వ వైభవాన్ని తీసుకు రావడానికి నూతన పవర్ ప్రాజెక్టుల కోసం మక్కాన్‌సింగ్ ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్పొరేటర్లు ఎండి.ముస్తాఫా, పెద్దెల్లి ప్రకాష్, పాతపల్లి రవి, పెండ్యాల మహేష్, బొమ్మక రాజేష్, సుతారి లక్ష్మణ్‌బాబు, కొప్పుల శంకర్, గట్ల రమేష్, తాళ్లపల్లి యుగేంధర్, చుక్కల శ్రీను, దాసరి సాంబమూర్తి, ఉమాదేవి, అనుమ సత్యనారాయణ, పంజా శ్రీను, గడ్డం శేఖర్, దూళికట్ట సతీష్, ఫజల్, నజీమొద్దీన్, ఉదయ్ రాజ్, నజీం, మాలెం మధు, మల్లేష్ యాదవ్, దాముక పవన్, జనగామ స్వామి, ఆసిఫ్ తదితరులున్నారు.

## పెద్దపల్లి వార్త

### కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ మాజీ సర్పంచ్



*తంగళ్ళపల్లి, ప్రభాతవార్త.*

తంగళ్ళపల్లి మండలం కట్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొన్నం లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘం అధ్యక్షులు, కార్యవర్గం కాంగ్రెస్ మండల అధ్యక్షులు జలగం ప్రవీణ్, జడ్పిటిసి పుర్మాని మంజూల లింగారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస సిరిసిల్ల నియోజక వర్గ ఇన్‌ఛార్జి కేకే మహేందర్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈసందర్భంగా వారికి ఆయన కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదారంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కేకే మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రారంభ రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసి, కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. గత ప్రభుత్వం చేసిన దోపిడీ, నిర్లక్ష్యం, నిర్బంధం మూలంగా ఎంతో మంది సర్పంచ్‌లు ఆగమై జీవితాలను, ఆస్తులను ఫణంగా పెట్టి గ్రామాలను అభివృద్ధి చేస్తే బిఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్‌లను నిర్లక్ష్యం చేసిన విధానాన్ని ఖండిస్తూ వారందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటూ గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పని చేయాలని చెప్పి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మండల అధ్యక్షులు ప్రవీణ్, ఆకునూరి బాలరాజు, నాయకులు శ్రీకాంత్ గౌడ్, పొన్నాల పరశు రాములు, ఆరేపల్లి బాలు, శ్రీరాంగౌడ్, గంభీరావుపేట ప్రశాంత్, అల్లం సాయి తదితరులున్నారు.

### సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవంలో పాల్గొన్న జడ్పీటిసి



*యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.*

పోతనకాలనీలో నివాసముండే ఆర్జీ 3 ఎస్అండ్‌పిసిగా విధులు నిర్వహిస్తున్న సప్పుల రాజేశ్వర రావు సరిత దంపతుల వివాహం జరిగి 25 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ వేడుకల్లో రామగుండం జడ్పిటిసి కందుల సంధ్యారాణి పాల్గొని వారిని ఆశీర్వదించారు. ఆమె వెంట బిఎంఎస్ ఆర్జీ 3 ఉపాధ్యక్షులు అరుకాల ప్రసాద్, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

### మల్యాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



*చందుర్తి, ప్రభాతవార్త.*

చందుర్తి మండలం మల్యాల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004-05 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు ఒకే తాటిపైకి వచ్చి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. అప్పుడు విద్యా బోధన చేసిన గురువులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధానోపాధ్యాయులు శంకరయ్య, ఉపాధ్యాయులు ప్రభాకర్, హరికిషన్, శ్రీనివాస్ రెడ్డి, షరీఫ్, దేవేందర్, వెంకటేశ్వర్లు, సుద చంద్రబాబు, ప్రణయ్ కుమార్, మమత, గౌతమీ, జహంగీర్,మధుసూదన్, అనిల్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

### కిడ్నీ సమస్య బాధితునికి ఆర్థిక సహాయం



*రామగిరి-ప్రభాతవార్త*

మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన బత్తిని నర్సయ్య గత కొంతకాలంగా కిడ్నీ సమస్యతో బాధపడుతుండగా,ఇట్టి విషయాన్ని స్థానికులు అదే గ్రామానికి చెందిన సింగరేణి కార్మికుడు రేండ్ల కుమారస్వామి దృష్టికి తీసుకువెళ్ళారు.వెంటనే స్పందించిన కుమారస్వామి బాధితునికి చికిత్స నిమిత్తం ఐదువేల రూపాయలు ఆర్థికసాయం చేశాడు.కల్వచర్ల గ్రామంలోని ప్రతి ఇంట్లో ఒక సభ్యుడిలా ఎవరికి ఏ ఆపద వచ్చిన అందరూ తనవాల్లే అనుకోని క్షణం ఆలోచించకుండా తోచిన సాయం చేయడంలో రేండ్ల కుమారస్వామికి సాటెవరు లేరని స్థానికులు అభినందించారు.పడాల మొగిలి,కాట శంకర్,ముత్యం నాగరాజు,గిరవేన రాములు,చాకలి కనకయ్య,బోంకూరి పోచం,శేఖర్ గౌడ్ పాల్గొన్నారు.

### అబాకస్ నేషనల్ లెవల్‌కు సెలెక్టైన సరస్వతి స్టూడెంట్

*రామడుగు ప్రభాతవార్త:*

మండలంలోని వెలిచాల సరస్వతి ఇంగ్లీష్‌మీడియం హై స్కూల్ స్టూడెంట్ రాచమల్ల నవనీత అబాకస్ నేషనల్ లెవల్‌కు నామినేట్ అయినట్లు స్కూల్ కరస్పాండెంట్ ఉప్పుల శ్రీనివాస్ తెలిపారు. హైద్రాబాద్‌లో అదివారం నిర్వహించిన స్టేట్ లెవల్ పోటీల్లో ఫస్ట్ ప్లేస్‌లో నిలిచినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ట్రస్మా రాష్ట్ర గౌరవ అద్యక్షులు యాదగిరి శేఖర్‌రావు విద్యార్థికి చాంపియన్ షిప్ ట్రోఫీ, ప్రశాంసపత్రం అందజేశారు. స్కూల్ ట్రైనర్ కె. శిరిషా, అబాకస్ ట్రైనర్ స్రవంతిని ఆయన అభినందించారు.



### విజయ సంకల్ప యాత్ర



*వేములవాడ రూరల్, ప్రభాత వార్త:*

విజయ సంకల్ప యాత్రలో భాగంగా వేములవాడ రూరల్ మండల కార్యవర్గం సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా ఇంచార్జ్ సురేందర్ రావు, మండల అధ్యక్షులు జక్కుల తిరుపతి లు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ.... రాష్ట్ర శాఖ పిలుపు మేరకు వచ్చే నెల రెండో తారీఖున నిర్వహించనున్న విజయ సంకల్ప యాత్ర కు రూరల్ మండలం నుంచి పెద్ద ఎత్తున ప్రతి బూత్ నుండి పది మందికి తగ్గకుండా ఈ యొక్క కార్యక్రమానికి సన్నాహం కావాలని చెప్పి కోరడం జరిగింది. కావున కరీంనగర్ పార్లమెంట్ స్థానం గెలుపే లక్ష్యంగా మూడవ సారి ప్రధానిగా నరేంద్ర మోడీని ఎన్నుకునే అవకాశాన్ని మనం తీసుకోవాల్సిందిగా ఆదివారం మండల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శులు మండల కార్యకర్గ సభ్యులు, బూత్ అధ్యక్షులు, శక్తికేంద్రాల ఇంచార్జీలు, మోర్చాల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మల్లన్న సన్నిధీలో మాజీ ఎమ్మెల్యే దాసరి జన్మదిన వేడుకలు

## -- జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, కేక్ కటింగ్స్

ఓదెల, ప్రభాత వార్త:

పెద్దపల్లి జిల్లాలోనే అతిపెద్ద శైవక్షేత్రమైన శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి 70వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. అలాగే మండలంలోని వివిధ గ్రామాలలో గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో కేక్ లు కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు ఐరెడ్డి వెంకట్ రెడ్డి, ఎంపిపి కునారపు రేణుక దేవి ఆధ్వర్యంలో శ్రీ భ్రమరాంబిక మల్లిఖార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి రేణుకా



దేవి, పార్టీ మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహార్ రెడ్డి అష్టైశ్వర్యాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని, రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని వారి సేవలు ప్రజలకు ఎంతో అవసరమని వారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు ఆళ్ళ రాజిరెడ్డి, ఎంపిటిసి ఆరెల్లి సరోజన మొండయ్య, మాజీ సర్పంచులు గుండేటి మధు యాదవ్, తెలుసూరి కొమురయ్య, టిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు ఆలయ కమిటి ధర్మకర్త మ్యాడగోని శ్రీకాంత్ గౌడ్, నాయకులు బోడకుంట నరేష్, బుద్దే పోశెట్టి గ్రామశాఖ అధ్యక్షులు పోలోజు రమేష్, ఆలయ ధర్మకర్తలు ఆరెల్లి మొండయ్య, రాపర్తి మల్లేష్, చింతం వెంకటస్వామి, చింతం మొగిళి, కర్రె కుమారస్వామి, రౌతు స్వర్ణలత జలపతి, మాజీ ఉప సర్పంచ్ కుమార్, చర్లపల్లి సురేష్, మద్దూరి కుమార్, గుగులోతు దేవిలాల్, మార్క రవి, గడ్డం శ్యాం, సూత్రాల శ్రావణ్, తదితర ప్రజా ప్రతినిధులు, గ్రామ శాఖ అధ్యక్షులు, పార్టీ నాయకులు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు నూనెటి సంపత్‌యాదవ్ ఆధ్వర్యంలో ఆదివారం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి పుట్టినరోజు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సంపత్‌యాదవ్ మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో సుముఖం మల్లారెడ్డి,జూకంటి అనిల్,మాజీ వ్యవసాయ మార్కెట్ జిన్నా రామచంద్రరెడ్డి,నిదానపురం దేవయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి స్పీచ్ పోటీలో హన్మాజీపేట జడ్‌పిహెచ్‌ఎస్ విద్యార్థిని ప్రతిభ

వేములవాడ రూరల్, ప్రభాత వార్త:



వేము లవాడ మండలంలోని హన్మా జీపేట జడ్‌పిహెచ్ఎస్ విద్యార్థిని బుర్ర తపస్వి రాష్ట్రస్థాయి స్పీచ్ పోటీల్లో కన్సోలేషన్ బహుమతికి ఎంపికైనట్లు స్కూల్ పీఈటి వెంకటేష్ తెలిపారు. స్పీచ్, కవిత్వం, సాంగ్స్, డ్రాయింగ్ పోటీలు జిల్లా, మండల స్థాయిలో నిర్వహించగా బుర్ర తపస్వి ఉపన్యాసంలో తన ప్రతిభను కనబరిచి కన్సోలేషన్ బహుమతికి ఎంపిక కాగా గ్రామస్థులు, తోటి స్నేహితులు, ఉపాధ్యాయులు ఆమెను అభినందించారు. ఈనెల 28న హైదరాబాద్ లోని రవీంద్రభారతిలో బహుమతి అందుకోనున్నట్లు తెలిపారు.

## వాటర్ ప్యూరిఫైర్ అందజేత

పాలకుర్తి, ప్రభాత వార్త:



బసంత్ నగర్ పోలీస్ స్టేషన్ కు ఆదివారం పాలకుర్తి మండలం బామ్లానాయక్ తండాకు చెందిన ఇస్లావత్ సమ్మయ్య వాటర్ ప్యూరిఫైర్ ను ఉచితంగా అందజేసి తన ఉదారతను చాటుకున్నాడు. తన తండ్రి కీ.శే. ఇస్లావత్ పాపయ్య నాయక్ జ్ఞాపకార్థంగా పోలీస్ స్టేషన్ కు వాటర్ ప్యూరిఫైర్ ను అందించినట్లు సమ్మయ్య తెలిపారు. ఈ సందర్భంగా బసంత్ నగర్ ఎస్ఐ స్వామి వాటర్ ప్యూరిఫైర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది ఇస్లావత్ తిరుపతి, ధరావత్ రాజేష్, ఇస్లావత్ సమ్ము, భూక్య కిషోర్ పాల్గొన్నారు.

## ప్రమాద సూచికలు ఏర్పాటు చెయ్యాలంటున్న వాహనదారులు

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండలంలోని చిన్న ముల్కనూర్ గ్రామంలో రోడ్డుకు అతి సమీపంలో తీసిన గొయ్యిని గత వారం రోజుల నుండి పూడ్చి వేయకుండా, ఎటువంటి ప్రమాద సూచికలు ఏర్పాటు చేయకుండా ఉంచడంతో వాహనదారులు భయపడుతున్నట్లు ప్రభాతవార్తకు తెలిపారు. ప్రధాన రహదారి కావడంతో కరీంనగర్ నుండి రాత్రి సమయంలో ఇండ్లకు వచ్చేప్పుడు ఇబ్బందులు పడుతున్నామని, దగ్గరిదాకా వచ్చి చూసే వరకు కూడా గొయ్యి కనిపిచడం లేదని వాపోతున్నారు. మరామ్మత్తు నిమిత్తం తీసిన గొయ్యిని వెంటనే పూడ్చివేయాలని లేదంటే ప్రమాద సూచికలు ఏర్పాటుచేయాలని గ్రామపంచాయితీ వారిని వాహనదారులు, గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాదం జరిగే వరకు చూడవద్దని వేడుకుంటున్నారు.

## ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల మాజీ మంత్రి రాజేశంగౌడ్ తీవ్ర దిగ్భ్రాంతీ

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



సికింద్రాబాద్ కంటోన్మెంట్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం పట్ల దిగ్భ్రాంతీ వ్యక్తం చేసిన మాజీ మంత్రి జి.రాజేశంగౌడ్.ఎంతో రాజకీయ భవిష్యత్తు ఉన్న లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో ఆకస్మికంగా మరణించడం తనను కలచివేసిందన్నారు.లాస్య నందిత మరణంపట్ల సంతాపం ప్రకటించిన రాజేశంగౌడ్ శోకతప్తులైన వారి కుటుంబ సభ్యులను తన సానుభూతిని తెలిపారు.

## విప్‌ను కలిసిన జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి

గొల్లపల్లి,ప్రభాతవార్త :



ఇటీవల కారు ప్రమాదంలో గాయ పడి ఆసుపత్రిలో చికిత్స తీసు కున్న ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ ధర్మపురికి రాగా వారి నివాసంలో జగిత్యాల జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ కటారి చంద్రశేఖర్‌రావు కలిసి ఆరోగ్య వివరాలు తెలుసు కున్నారు.అమ్మ వారి దయతో పెను ప్రమాదం తప్పిందని ధర్మపురి ప్రజలు ఆశీర్వా దంతో తొందరగా కోలుకున్నారన్నారు.అనంతరం విప్ లక్ష్మణ్ కుమార్‌తో కలిసి లక్ష్మినరసింహస్వామిని దర్శించుకున్నారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్‌నాయకులు రమేష్‌రెడ్డి, రఘుపతిగౌడ్, నరసింహరెడ్డి, మద్దూరి నవీన్,రాములపల్లి మాజీ సర్పంచ్ మామిడిశెట్టి మల్లారెడ్డి పాల్గొన్నారు.

## లింగాపూర్ శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ నూతన కమిటి ఎన్నిక

పెగడపల్లి - ప్రభాతవార్త :

పెగడపల్లి మండలం లింగపూర్ గ్రామ శ్రీ లక్ష్మీనృసింహస్వామి ఆలయ నూతన కమిటిని ఆదివారం ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా కడారి మల్లయ్య, ఉపాధ్యక్షులుగా రాయిల్ల రమేష్, ప్రధాన కార్యదర్శిగా కాశెట్టి తిరుపతి, కోశాధికారిగా కాశెట్టి విరేశం, కార్యదర్శిగా పూసాల తిరుపతిలను ఆలయ కమిటి అధ్వర్యంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన కమిటిని గ్రామ ప్రజలు ఘనంగా సన్మానించారు.



## విజయసంకల్ప యాత్రకు తరలిన బిజెపి నాయకులు

గొల్లపల్లి,ప్రభాతవార్త :

రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో గెలుపే లక్ష్యంగా రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బిజెపి విజయసంకల్ప యాత్ర ధర్మపురిలో నిర్వహిస్తున్న సందర్బంగా గొల్లపల్లి మండలంలోని ఆయా గ్రామాల నుండి బిజెపి నాయకులు ధర్మపురికి తరలివెళ్లారు.వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధిక పార్లమెంట్ స్థానాల గెలుపే లక్ష్యంగా ఈ యాత్ర సాగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో భత్తుల శ్రీనివాస్, బైరం రాజయ్య, బైరం నారాయణ, రవి, సత్తయ్య, తది తరులు పాల్గొన్నారు.



## బోలా శంకర స్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

బీమారం,ప్రభాతవార్త :

భీమారం మండల ఈదుల లింగంపేట గ్రామంలో ఆదివారం శ్రీ బోలా శంకరస్వామి వారి జాతర మహోత్సవ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ వేము లవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



## విద్యార్థులను నిర్బంధించిన కైరళి పాఠశాలపై చర్యలు తీసుకోవాలి

...బిజెవైఎం

**చండూరు,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:** మునుగోడు మండల కేంద్రంలోని కైరళి పాఠశాలలో యుకెజి చదువుతున్న వైశ్యనందన్, ఎల్‌కెజి చదువుతున్న యశ్విక అనే విద్యార్థులను పాఠశాల ఫీజు చెల్లించలేదని తరగతి చీకటి గదిలో నిర్బంధించిన కైరళి పాఠశాల యాజమాన్యంపై సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని చండూరు మండల భారతీయ జనతాపార్టీ యువమోర్చా రాష్ట్ర నాయకులు పిన్నింటి నరేందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మునుగోడు మండలంలోని ఊకొండి గ్రామానికి చెందిన ఆర స్వామి వృత్తి రీత్యా లారీ డ్రైవర్. తన ఇద్దరు పిల్లల ఫీజు 48వేల రూపాయలు చెల్లించినప్పటికీ బస్సు ఫీజు చెల్లించలేదని తరగతి గదిలో ఇద్దరు చిన్నారులను సాయంత్రం 7 గంటల వరకు



నిర్బంధించడంతో తల్లి స్వాతి కంగారుపడి పాఠశాలకు వెళ్లి ప్రిన్సిపాల్‌ను నిలదీయగా మహిళ అని కూడా చూడకుండా దాడి చేయడం అమానుష మన్నారు. జిల్లా విద్యాధికారి పూర్తి విచారణ జరిపి పాఠశాల గుర్తింపును రద్దు చేసి,వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.

## యువతకు క్రికెట్ కిట్ పంపిణీ

**చందుర్తి, ప్రభాతవార్త.**



చందుర్తి మండల కేంద్రంలో యువకులకు ఆదివారం యాదగిరి క్రికెట్ కిట్ పంపిణీ చేశారు. యాదగిరి అనే యువకుడు చందుర్తి మండల కేంద్రం స్నేహితులకు తన సొంత డబ్బులతో క్రికెట్ కిట్‌ను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రీడలపై దృష్టి సారించాలని అన్నారు. క్రీడలకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మత్స్య శాఖ డైరెక్టర్ పిట్టల బాబు, నాయకులు హైమద్, దేవస్వామి, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## బెల్టు షాపుల నిర్మూలకు సహకరించాలి

**చండూరురూరల్,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:**




మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆదేశాను సారం ఆదివారం నేర్మట, ఇడికుడ గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బుర్కల ఎలక్షన్, కడారి లక్ష్మణ్ యాదవ్‌ల ఆధ్వర్యంలో బెల్టు షాపుల నిర్మూలన కమిటీలను వేశారు.కమిటీలను ఉద్దేశించి కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బెల్టు షాపుల నిర్మూలకు సహకరించాలని అన్నారు.బెల్టు షాపులవల్ల కలిగే అనర్థాలను వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కోఆప్షన్ సభ్యులు శుజాద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు గంట సత్యం, అబ్బనబోయిన లింగయ్య కొరిమి ఓంకారం, భూతరాజు ఆంజనేయులు,సాపిడి రాములు, బొమ్మరగోని సైదులు, ఇరిగి రాజు, కడారి లక్ష్మణ్, దాసరి ఆంజనేయులు,నరసింహ,బుర్ర మధు, వంతంగి వీరయ్య, వంతంగి గిరి , నకిరేస్వామి,గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



కొత్తగూడెంలో సింగరేణికి సంబంధించిన 10.5 మెగావాట్ల సోలార్ విద్యుత్ ప్లాంట్ ప్రారంభోత్సవంలో ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్ పాల్గొనగా వారితో కలిసి ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన ప్రారంభోత్సవ సభలో ఆయన మాట్లాడారు.

## ఆరోగ్యం అనుకూలించక వృద్ధుని ఆత్మహత్య

**గంభీరావుపేట, ప్రభాతవార్త:** ఆరోగ్యం అనుకూలించక వృద్ధుడు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం గంభీరావుపేట మండలంలో చోటుచేసుకుంది. మండల పరిధిలోని నాగంపేట గ్రామానికి చెందిన అంకం బాలయ్య (70) వృద్ధుడు చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. బాలయ్యకు కొంత కాలం క్రితం కాలు విరిగి అనారోగ్యంతో బాధపడుతుండేవాడని అట్టి బాధ భరించలేక జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఎవ్వరు లేని సమయంలో ఇంటి ముందున్న చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. శవపంచనామా జరిపి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై రామ్మోహన్ తెలిపారు.

## ఎఎల్‌పిలోని టెక్నీషియన్లకు అందరిలా సమాన హక్కు కల్పించాలి

– హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్



**గోదావరిఖని, ప్రభాతవార్త.** సింగరేణి ఆర్జీ 3 డివిజన్‌లోని అడ్రియాల లాంగ్ ప్రాజెక్ట్‌లో ఉన్న టెక్నీషియన్ పోస్టులకు ఆ గనిలో పని చేస్తున్న అర్హులైన టెక్నీషియన్లకు అవగాహన అందరిలాగానే కల్పించాలని హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్‌కు ఒక వినతి పత్రాన్ని పంపించారు. ప్రస్తుతం ఎఎల్‌పిలో ఉన్న ఫోర్‌మెన్ ఇన్‌ఛార్జి, మెకానికల్ ఫోర్‌మెన్, డిప్లమా హోల్డర్‌లకు అడ్రియాల లాంగ్ వాల్ ప్రాజెక్ట్‌లో 15 సంవత్సరాలుగా పని చేస్తున్న కార్మికులకు ప్రాధాన్యత కల్పించాలని ఆయన కోరారు. అత్యంత ప్రమాదకర పరిస్థితుల్లో గనుల్లోకి దిగే ఈ కార్మికులకు అవకాశం కల్పించాలని కోరారు. సింగరేణిలో ఓపెన్ కాస్టు గనుల్లో సుదీర్ఘ కాలంగా పని చేస్తున్న వారిని ఎఎల్‌పి లాంటి ప్రాజెక్ట్‌లకు తరలించి ఇక్కడ దీర్ఘకాలికంగా ఉన్న వారికి బయట అవకాశం కల్పించాలని సూచించారు.

## చలో యాదగిరిగుట్ట మహాసభను విజయవంతం చేయండి

**చింతపల్లి,25ఫిబ్రవరి,ప్రభాతవార్త:** ఈ నెల 27న తలపెట్టిన చలో యాదగిరి గుట్ట కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని ఐఎన్‌టియుసి రాష్ట్ర కార్యదర్శి మాస రవి కుమార్ ఆదివారం వైద్య ఉద్యోగులకు పిలుపునిచ్చారు.స్థానికత ఆధారంగా 317 జీవో అమలు చేయాలని అన్నారు. పిఆర్‌సిని ప్రకటించి పెండింగ్ డిఏలను విడుదల చేయాలని, ఖాళీగా ఉన్న పారా మెడికల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేసూనత పబ్లిక్ హెల్త్,మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ 3194 ఐఎన్‌టియుసి 7852 అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 55వ రాష్ట్ర మహాసభను విజయవంతం చేయాలని కోరారు.

## బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేకు వినతి


**బీబీనగర్, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం నీళ్లతండా, చోళ్ల తాండా నుంచి పెద్ద పలుగు తండా వరకు బిటి రోడ్డు ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం కాంగ్రెస్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపి నాయక్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. బిటి రోడ్డు సౌకర్యం లేక గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామంలో వాటర్ ఫిల్టర్‌ను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యేను కోరారు. ఈ కార్యక్రమంలో బొక్క సక్రు నాయక్, బానోతు పాండు నాయక్ తదితరులున్నారు.

## జనగాంలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**సంస్థాన్‌నారాయణపురం, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం మండలం జనగాం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1992-93 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం పాఠశాల ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ రోజంతా ఆనందోత్సవాల మధ్య జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమర్, శాస్త్రి, పురుషోత్తం రాజు, వనమ్మ, సలీమా, పూర్వ విద్యార్థులు బెల్లంకొండ క్రిష్ణయ్య, లక్ష్మీపతి, లక్ష్మయ్య, రాములు, వెంకటేశం, శ్రీను, రవి, భిక్షం, జంగయ్య, సుధాకర్, ధనలక్ష్మి, పద్మ, సైదులు తదితరులున్నారు.

## పోగొట్టుకున్న బంగారాన్ని పోలీసుల సమక్షంలో బాధితురాలికి అప్పగింత

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.**



ఈ నెల 23న కాగజ్‌నగర్‌కు చెందిన కోమరోజు కమల అనే మహిళ తన కుటుంబంతో కలిసి తుర్కలమద్దికుంట గ్రామానికి సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చింది. ఈ క్రమంలో తన వెంట తెచ్చిన 2తులాల బంగారం, 3వేల రూపాయల నగదు పోగొట్టుకుంది. పోగొట్టుకున్న బంగారం, నగదు తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన చల్లోజు కవితకు దొరకగా, పెద్దపల్లి సిఐ ఆర్.కృష్ణ, పెద్దపల్లి ఎస్ఐ, తుర్కలమద్దికుంట గ్రామానికి చెందిన సమ్మక్క సారలమ్మ జాతర కమిటీ చైర్మన్ ముత్యాల రాజ్యం, వైస్ చైర్మన్ బ్రాహ్మణపల్లి నర్సయ్య సమక్షంలో ఆదివారం పోగొట్టుకున్న బాధితురాలికి అప్పగించింది. పోగొట్టుకున్న బంగారం, నగదును తిరిగి అప్పగించినందుకు చల్లోజు కవితకు బాధితురాలు కృతజ్ఞతలు తెలిపారు.

# ఆజాత శత్రువుకు అరుదైన గౌరవం

## – అధికారికంగా నిర్వహించనున్న మాజీస్పీకర్ శ్రీపాదరావు జయంతి దేడుకలు

మంథని - ప్రభాతవార్త

దివంగత మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం మారి్చ 2 న అధికారికంగా నిర్వహించనున్నది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంథని ఎమ్మెల్యేగా మూడు పర్యాయాలు విజయం సాధించి రాష్ట్ర శాసనసభ స్పీకర్గా వ్యవ హరించి అన్ని వర్గాల వారికి అండగా ఉంటూ ఆజాత శత్రువుగా పేరుతెచ్చుకున్న శ్రీపాద రావుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా నివా ళులు ఆర్పించనున్నది. మంథని నియోజక వర్గం అబివృద్ధిక ఎనలేని కృషిచేసిన శ్రీపాదరావు హాయాంలో మారుమూల ప్రాంతాలను కలిపి రింగ్రోడ్డు నిర్మాణానికి అడుగులు పడ్డాయి. మంథని కంప్యూటర్ శిక్షణా కేంద్రంతో పాటు ప్రభుత్వ సంగీత పాఠశాలను, మంథనిలో బస్డిపోను ఏర్పాటు చేయటంలో శ్రీపాదరావు కృషిచేశారు. అందరి వాడులా పేరు సంపాదించుకున్న శ్రీపాదరావు ది మంథని నియోజవర్గంలోని దన్వాడ గ్రామం తొలుగ గ్రామ సర్పంచ్గా ఎల్ఎంబి బ్యాంకు చైర్మన్గా చేసిన అనంతరం పివి నరసింహారావు మంథని



ఎమ్మెల్యేగా చేసిన అనంతరం ఆయన స్థానాన్ని శ్రీపాదరావు 1983లో తొలిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై భర్తీచేశారు. తరువాత జరిగిన 1984, 1989లో ఆయన వరుసగా ఎమె ్మల్యేగా విజయం సాధించారు. 1999లో అనుకోని సంఘటనలో శ్రీపాదరావును ఆనాటి పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ కాల్చిచంపారు. ప్రజల మద్యనే ప్రజల కోసం ప్రాణాలు విడిచిన శ్రీపాదరావు సంఘటన ఆకాలంలో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపింది. పీపుల్స్ వార్ నక్సల్స్కు వ్యతిరేకంగా మంథని నియోజవర్గం అంతా ప్రజలు స్వచ్ఛందంగా నిరసనలు తెలుపటంతో పీపుల్స్ వార్ గ్రూప్ నక్సల్స్ తొలిసారిగా వారు ప్రజలకు శ్రీపాదరావు కుటుంబానికి క్షమాపణలు కోరారు. శ్రీపాదరావు మరణం కూడ పీపుల్స్ వార్ గ్రూప్లో పెద్ద చర్చజరగటం విశేషం. ప్రజా ప్రతినిధిని హతమార్చిన తరువాత బహిరంగంగా పొరపాటుజరిగిందని పేర్కొనటం ఒక ్ర శ్రీపాదరావు విషయంలోనే జరిగింది. శ్రీపాదరావు తనయుడు దుద్దిళ్ల శ్రీధర్బాబు ప్రస్తుతం రాష్ట్ర ఐటీ, పరిశ్రమల మంత్రిగా రాష్ట్రంలో కీలక భాద్యతలు నిర్వహిస్తున్న తరుణంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర వ్వహించటం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలు కూడ సంతోషంగా ఉన్నారు. తమ ప్రియతమ నాయకుడు ఆజాత శత్రువు శ్రీపాదరావు జయంతి ప్రభుత్వం పక్షాన అధికారికంగా నిర్వహించటం నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు అభిమానులు సంతోషం వ్యక్తం చేస్తు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# గోదావరిపై వంతెన నిర్మాణంతో మంథని వ్యాపారుల్లో చిగురిస్తున్న ఆశలు

### – పూర్వవైభవంతో కళకళలాడనున్న వ్యాపార సంస్థలు

మంథని - ప్రభాతవార్త

మంథని పట్టణశివారులోని గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వచి్చ రూ. 125కోట్లు మంజూరు చేయటంతో మంథని వ్యాపారస్థుల్లో కొత్త ఆశలు చిగురిస్తున్నాయి. గత 10 సంవత్సరాల క్రితం మంథని పట ్టణంలోని అన్ని రంగాల వ్యాపారసంస్థలు కళకళలాడాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం వచ్చిన తరువాత కొత్త జిల్లాల ఏర్పాటుతో మంథని పూర్వ డివిజన్ను రెండు ముక్కలుగా చేసి సగబాగం భూపాలపల్లి జిల్లాలో సగబాగం పెద్దపల్లి జిల్లాలో కలుపటంతో క్రమ క్రమంగా వ్యాపార సంస్థలు డీలా పడ్డాయి. దీనితో పాటు గత ప్రభుత్వం నిర్మించిన కాళేశ్వరం ప్రాజెకు ్ట మూలంగా గోదావరినదిలో యేడాది పొడవునా నీరు నిండి ఉండటంతో గోదావరి నది అవతలివైపు ఇవతలివైపు రాకపోకలు నిలిచి పోయాయి. దీనితో మంథని ప్రాంతానికి ఎక్కుగాగోదావరి అవతలివైపున ఉన్న గ్రామాల ప్రజల వ్యాపార సంబందాలు తెగిపోయాయి. మరోవైపు భూపాలపిల్లి జిల్లా పరిధిలోకి మల్హర్, కాటారం, మహాముత్తారం, మహాదేవపూర్, పలిమెల మండలాలు వెల్లిపోవటంతో అక్కడి నుండి ప్రజలు ప్రభుత్వ కార్యాలయాలకు కాని వ్యాపార సంస్థలకు వచ్చే అవవకాశాలు లేకుండా పోయాయి. దీనితో మంథని ప్రాంతంలో వ్యాపార సంస్థలు నష్టాల బారిన పడి చాలా మంది తమ





వ్యాపారాలను మూసివేసుకున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలో కాంగ్రెస్ బిఆర్ఎస్ ప్రభుత్వం మారి కాంగ్రెస్ ప్రభుత్వం రావటంతో పాటు కీలకమైన శాఖలను మంథని ఎమ్మెల్యే శ్రీధర్బాబుకు దక్కటంతో మళ్లీ వ్యాపారుల్లో ఆశలు చిగురించాయి. ఈ ప్రాంత వ్యాపారుల కోరిక మేరకు మంథని గోదావరి నదిపైన వంతెన నిర్మాణం చేపట్టే విధంగా నిదులు మంజూరు చేయటంతో తిరిగి మంథని ప్రాంతంలో వ్యాపారాభివృద్ధి జరిగే అవకాశాలు ఉన్నాయి. వంతెన నిర్మాణంతో ఈ ప్రాంతంలో రియల్ ఎస్టేట్ రంగం కూడ అభివృద్ధి చెందే వీలుంటుదని ప్రజలు బావిస్తున్నారు. ఈ వంతెన నిర్మాణంతో పాటు మంథని నియోజకవర్గం అంతా గతంలో లాగే కలిసి ఉండే విధంగా మంత్రి శ్రీధర్బాబు చర్యలు తీసుకుంటే మంథని ప్రాంతానికి పూర్వవైభవం రానున్నది.

**వంతెన నిర్మాణంతో మంథనిలో వ్యాపారరంగం అభివృద్ధి చెందుతుంది**
**– మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్**

మంథని గోదావరినదిపైన వంతెన నిర్మాణం చేపట్టాలని అసెంబ్లీ ఎన్నికల సమయంలో మంథని వ్యాపారస్థులు అందరు ఆనాటి ఎమ్మెల్యే నేటి మంత్రి శ్రీధర్బాబును కోరగా తమ మాటలను మన్నించి నేడు వంతెన నిర్మాణానికి నిదులు మంజూరు చేసినందుకు మంత్రి శ్రీధర్బాబు మంథని ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామని మంథని మాజీ సర్పంచ్ ఒడ్నాల శ్రీనివాస్ పేర్కొన్నారు. గోదావరినదిపైన వంతెన నిర్మాణంతో అవతిపక్కన ఉన్న గ్రామాల ప్రజలు గతంలో లాగా మంథనితో వ్యాపార సంబంధాలను కొనసాగిస్తారని ఇక్కడ అన్ని రంగాల వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయన్నారు. తమ కోరిక మేరకు గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి రూ. 125కోట్లు కేటాయించినందుకు త్వరలో మంథని పట్టణ వ్యాపార వానిజ్య సంస్థల పక్షాన మంత్రి శ్రీధర్బాబుకు పౌరసన్మానం చేయనున్నామని ఆయన తెలిపారు. ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మంత్రి శ్రీధర్బాబుకు మంథని వ్యాపారస్థులు రుణపడి ఉంటారని ఆయన అన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నాయకుని జన్మదిన వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం నాగారం గ్రామ మాజీ సర్పంచ్ సీనియర్ కాంగ్రెస్నాయకులు రాంరాజశేఖర్ జన్మదిన వేడుకలను ఆదివారం మంథనిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేడ్కర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేక్ను ఆయన కట్ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు ఆయనకు శుబాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో మరిన్ని పదవులు పొందాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్రెడ్డి, జిల్లా ప్రదాన కార్యదర్శి జనగామ నర్సింగ రావు, కార్యదర్శి కుడుదుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్,



సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాంరాజశేఖర్, నాయకులు ఎరుకల ప్రవీణ్, సింగారపు కిష్టయ్య, ఎజాజ్, ఐసన్, మద్దెల రాజయ్య, మంథని సత్యం, యెల్లంకి వంశీ, గుండా రాజు, గణేష్, దొరగోర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని వార్త

## మత్సకారులకు అబివృద్దికి కొత్త పథకాలు అమలు చేయండి

### – కేంద్ర మంత్రి రూపాలకు వినతి పత్రం అందించిన క్రాంతి



**మంథని - ప్రభాతవార్త;** మత్స కారుల అభివృద్ధికి వారు ఆర్థికంగా అభివృద్ధి చెందేవిధంగా కేంద్ర ప్రభుత్వం ద్వార కొత్త పథకాలను అమలు చేయాలని కోరుతూ పెద్దపల్లి మత్స శాఖ డైరక్టర్ పోతరవేన క్రాంతికుమార్ కేంద్ర మత్స శాఖ సహాయమంత్రి పురుషోత్తం రూపాలకు ఆదివారం వినతిపత్రం అందిచారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మత్స కారులకు సంబం ధించి పెండింగ్లో ఉన్న ఇన్సు రెన్సు బకాయిలు చెల్లి ంచే విధంగా చూడాలని మత్స కారులు ఆర్థికంగా అభివృద్ధి చెందటానికి కేంద్ర ప్రభుత్వం ద్వార సహాకారం అందించాలని కోరారు.

## మంథనిలో కాంగ్రెస్ నాయకుల సంబరాలు



మంథని - ప్రభాతవార్త

మంథని గోదావరినదిపై వంతెన నిర్మాణానికి ఐటీ మంత్రి శ్రీధర్బాబు కృషిమేరకు ప్రభుత్వం రూ.125కోట్లు కేటాయించటం పట్ల మంథని మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఆదివారం అంబేడ్కర్ చౌరస్తాలో సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్బంగా వారు బాణాసంచా కాల్చి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర మంత్రి శ్రీధర్బాబు ప్రత్యేక శ్రద్ధతో ఎన్నికల్లో ఇచ్చిన హామి మేరకు గోదావరినదిపైన వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయించారని రాబోయే రోజుల్లో మంథని నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. గత పది సంవత్సరాలు బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరగని అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం 80రోజుల్లో చేసి చూపించిందని రాబోయే రోజుల్లో గజ్వేల్, సిరిసిల్లా, సిద్దిపేట నియోజకవర్గాలు తలదన్నేలా తమ నాయకుడు మంత్రి శ్రీధర్బాబు అభివృద్ధి చేసి చూపిస్తాడని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, మండల ప్రచార కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, కిసాన్సెల్ జిల్లా చైర్మన్ ముస్కుల సురేందర్రెడ్డి, జిల్లా ప్రదానకార్యదర్శి జనగామ నర్సింగరావు, కార్యదర్శి కుడుదుల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు నూకల బానయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ పెంద్రు రమ సురేష్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు పోలు శివ, వర్కింగ్ ప్రసిడెంట్ బూడిద శంకర్, సింగిల్విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, మాజీ సర్పంచ్ రాంరాజశేఖర్, నాయకులు ఎరుకల ప్రవీణ్, సింగారపు కిష్టయ్య, ఎజాజ్, ఐసన్, మద్దెల రాజయ్య, మంథని సత్యం, యెల్లంకి వంశీ, గుండా రాజు, గణేష్, దొరగోర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధికి రూ.50116 విరాళం

నెల్లికుదురు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం అభివృద్ధికి మండల కేంద్రానికి చెందిన భక్తులు మద్ది బుజ్జమ్మవెంకటేశ్వర్లు కుటుంబం రూ.50116 విరాళం అందచేసినట్లు ఆలయ పూజారి వెల్మాచి వెంకటేశ్వరశర్మ,పండితులు వెల్మాచి చంద్రప్రకాష్ శర్మ తెలిపారు.ఈ సందర్భంగా ఆదివారం విలేకరులతో వారు మాట్లాడుతూ....మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయం చాల విశేషమైన దేవాలయమని,ఇక్కడి ఈ దేవాలయంలో సోమసూత్రతో కూడుకున్నటువంటి శివలింగం చాల పవిత్రమైన విశిష్టత కలిగి ఉందని,భక్తులు శ్రీరామలింగేశ్వరస్వామి దర్శించుకున్నచో కోరుకున్న కోరికలు నెరవేరి,కష్టాలు తొలుగుతాయన్నారు.ఈ పవిత్రమైన ఆలయం అభివృద్ధికి విరాళాలు సేకరిస్తున్నామన్నారు.ఆలయంలో ప్రవారిగోడ నిర్మాణంతోపాటు దక్షిణదిక్కు స్లాబ్ వేయడానికిగాను తమ వంతుగా మండల కేంద్రం నెల్లికుదురుకు చెందిన కీ.శే మద్ది ఉప్పలయ్య,గౌరమ్మ,పులిసాయిలు జ్ఞాపకార్థంగా వారి మద్ది బుజ్జమ్మవెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు రూ.50వేల116లను



అందచేయడంను అభినందిస్తున్నామన్నారు.ఆలయ అభివృద్ధికి ఆకాంక్షించే భక్తులు ఎవ్వరైన విరాళాలు అందించి,ఆలయ అభివృద్ధికి సహకారించి,శ్రీరామలింగేశ్వరస్వామి కరుణా,కటాక్షం భక్తులు పొందాలని ఆకాంక్షిస్తున్నామన్నారు.

# క్రీడలు నిర్వహించడం అభినందనీయం

తొర్రూరు,ఫిబ్రవరి 02,ప్రభాతవార్త

ట్రస్మా ఆధ్వర్యంలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని తొ ర్రూరు సిఐ సంజీవ్ అన్నారు.ట్రస్మా ద్వారా జిల్లా కరస్పాండెంట్‌లకు ఆటల పోటీలను డివిజన్ కేంద్రంలోని అభ్యాస్ స్కూల్‌లోని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి అధ్యక్షతగా ముత్తినేని ప్రకాష్ ఈ యొక్క కార్యక్రమానికి ఉద్దేశించి మాట్లాడుతూ మా చిన్ననాటి జ్ఞాపకాలు గురుకత చేసుకోవడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన సంజీవ పాల్గొని మాట్లాడుతూ క్రీడలు మానసిక ఆల్లాసానికి ఎంతో దోహదపడతాయని ఉపాధ్యాయులు అందరూ కలిసి క్రీడలు నిర్వహించుకోవడం మంచి సాంప్రదాయమని పేర్కొన్నారు.అనంతరం కబడ్డీ,క్రికెట్,చెస్,క్యారం ఆటలాడి గెలుపొందిన వారికి సిఐ చేతుల మీదుగా బహుమతులు అందించారు.క్రీడలకు టీ షర్టులను తాళ్లపెల్లి రమేష్ గౌడ్ అందజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర కార్యదర్శి జి ఎన్ రెడ్డి,జిల్లా



సెక్రెటరీ ఏకాంతం,జిల్లా సలహాదారులు అనుమాండ్ల దేవేందర్ రెడ్డి,జిల్లా సలహాదారులు శంభా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జయంతిని నిర్వహించడం హర్షనీయం



తొర్రూరు,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ దుద్దిల్ల శ్రీపాదరావు జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయమని బోప్పా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ పేర్కొన్నారు.ఆదివారం బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో సుధాకర్ మాట్లాడుతూ శ్రీపాదరావు అజాతశత్రువుగా రాజకీయాలకు వ్నేతెచ్చాడని,రాజకీయాలు ఎంతోమందికి స్ఫూర్తి ప్రధాతగా నిలిచాడని కొనియాడారు.మార్చి 2 తేదిన ఆయన జన్మదినాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించడం రాష్ట్ర ప్రజలకు గర్వకారణమని తెలిపారు.1983 నుంచి మూడు పర్యాయాలు మంథని నియోజకవర్గం ఎమ్మెల్యేగా పనిచేశాడని,ఉమ్మడి రాష్ట్రంలో స్పీకర్‌గా పనిచేసి పదవికి వన్నెతెచ్చాడని పేర్కొన్నారు.జయంతిని అధికారికంగా నిర్వహించడంలో కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డికి,రాష్ట్ర మ ంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు,ప్రభుత్వ సలహాదారు అర్కం వేణుగోపాల్,తోట నీలిమలకు కృతజ్ఞతలు తెలిపారు.దాంతోపాటు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ప్రకటించడం గర్వకారణమని తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం బ్రాహ్మణుల సంక్షేమానికి పాటుపడడం శుభ పరిణామమని,వివిధ ఆలయాల్లోని అర్చకులకు ధూప దీప నైవేద్యం పథకం కింద వేతనాలు మంజూరు చేయడం స్వాగతించదగిందన్నారు.విదేశాల్లో ఉన్నత విద్యనభ్యసిఇంచే బ్రాహ్మణ విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించాలని కోరారు.దేవాలయ భూములను పరిరక్షించాలని,వాటికి హద్దులు నిర్ణయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు ఓలేటి లక్ష్మణాచార్యులు,ప్రతినిధులు ఏదు నూతుల సుధీర్,అలహరి శ్యాంసుందర్,వెన్నవ్ప మోహన్ శర్మ,కృష్ణ,అడ్లూరి రాంబాబు,గోవర్ధనం రాము తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్ కార్యాలయ సీనియర్ అసిస్టెంట్ మృతి

గూడూరు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

గూడూరు తహసిల్ కార్యాల యంలో గత కొన్ని సంవత్సరాలుగా వివిధ హోదాల్లో విధులు నిర్వహిస్తున్న బందెల సూరయ్య ఆదివారం ఉదయం మృతి చెందాడు. మండలంలో గతంలో రెవెన్యూ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న సూరయ్య గత కొంతకాలంగా మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. కొ ద్దిరో జులుగా పరిస్థితి విషమి ంచడంతో ఆదివారం ఉదయం మృ తి చెందినట్లు సహ ఉద్యోగులు తెలిపారు. కాగా డిటి కోమల, ఆర్ఐ మల్లయ్యల ఆధ్వర్యంలో ఆదివారం సూరయ్య ఇంటికి వెళ్లిన సహ ఉద్యోగులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యు లను పరామర్శించి తమ సానుభ ూతిని వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా తహసిల్దార్ ఆదేశాల మేరకు ప్రభుత్వ పరంగా అంత్యక్రియల వ్యయం కింద అందించే మొత్తం రూ.20 వేలను సూరయ్య భార్య సరోజనకు అందజేసినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా సూరయ మృతి వార్త తెలుసుకున్న మండలానికి చెందిన వివిధ శాఖల ఉద్యోగులు, రాజకీయపార్టీల శ్రేణులు తమ సంతాపం వ్యక్తం చేసారు.



# రామప్పను సందర్శించిన హైకోర్టు జడ్జి

ములుగు, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త :

ప్రపంచ ప్రసిద్ధిగాంచి, యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం ను హైకోర్టు జడ్జి నామవరపు రాజేశ్వర్ రావు ఆదివారం సందర్శించారు. ఈ సందర్భంగా ములుగు, భూపాలపల్లి జిల్లాల జడ్జీలు, లాయర్లు వినయ్ కుమార్, వేణు గోపాలాచారి, రవీందర్, తహసీల్దార్ వీరభద్రం, ఎస్సై చల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

# నాలుగు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత

నర్సింహులపేట,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

మండలంలోని కొమ్ములవంచ శివారు ఆకేరువాగు పరిసరాల్లో నుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న నాలుగు ఇసుక ట్రాక్టర్లను పట్టుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించి,కేసు నమోదు చేసినట్లు ఎస్సై సతీష్ తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ....ప్రభుత్వ నిబంధనలకు విరుద్దంగా ఏలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు.

# భౌతికాయానికి ఘన నివాళ్ళు

నెల్లికుదురు,ఫిబ్రవరి 25, ప్రభాతవార్త



మండలంలోని నైనాల గ్రామానికి చెందిన నాయిబ్రాహ్మణ సేవా సంఘం మాజీ మండల అధ్యక్షులు నిమ్మకంటి సోమయ్య భౌతికాయానికి ఆదివారం నాయిబ్రాహ్మణసేవా సంఘం జిల్లా వర్కింగ్ అధ్యక్షులు కుమ్మరికుంట్ల మానేందర్ పూలమాలలు వేసి ఘన నివాళ్ళర్పించి,కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎలకంటి గణేష్,దడగల చంద్రయ్య,కుమ్మరికుంట్ల ఉప్పలయ్య,సోమయ్య,రవి,నాగవెల్లి రవి,వరమేష్,వెలకంటి వెంకన్న,శ్రీను,మస్కపురి రమేష్,ఎల్ల రమేష్,సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

పెద్దవంగర, ఫిబ్రవరి25,ప్రభాతవార్త



మండలంలోని కాంగ్రెస్ పార్టీ యూత్ ప్రధాన కార్యదర్శి కొండాటి శ్రీనాథ్ సోదరుడు కొండ్రాటి శ్రీకాంత్,సంధ్య వివాహ వేడుకలలో పార్టీ నాయకులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి ముత్యాల పూర్ణచందర్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళిగౌడ్, ప్రధాన కార్యదర్శి పొడిశెట్టి సైదులుగౌడ్, ఒరిగంటి సతీష్, బిసి సెల్ అధ్యక్షుడు దాసరి శ్రీనివాస్, ఎస్టి సెల్ అధ్యక్షుడు సీతారాంనాయక్, సీనియర్ నాయకులు పన్నీర్ వేణు, బిసి హరికృష్ణగౌడ్, ఆవుల మహేష్, ఎరుకల సమ్మయ్యగౌడ్, సోమన్న, వెంకటనర్సు, వల్లపు మహేష్, రాంబాబు, సాయికృష్ణ, రాకేష్, సంతోష్, నాగరాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

# పాఖాల వాగులో యువకుడు మృతి

ఖానాపురం, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త

స్నానానికి అని వెళ్లి ప్రమాదవశాత్తు నీటిలో మునిగి వ్యక్తి మృతిచెందిన సంఘటన మండలంలోని పాఖాల సరస్సువాగులో గిరకతాడి చెట్టు సమీపంలో మృతిచెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ కాశిబుగ్గ ప్రాంతానికి చెంది. ఎండి. జాకీర్(28) ఆటో మొబైల్ షాపు నడుపుకుంటూ జీవనం కొనసాగించేవాడని ఆదివారం సెలవు దినం కావడంతో తన ఇద్దరు మిత్రులతో కలిసి పర్యటక ప్రాంతమైన పాఖాల సరస్సును స్నానానికి అని దిగగా ప్రమాదవశాత్తు నీటిలో మునిగి మృతిచెందారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# చెత్త పై చిత్త శుద్ధి ఏది..?

- వృధగా పడిఉన్న డంపింగ్‌యార్డ్‌లు - నీరుగారిపోతున్న ప్రభుత్వ లక్ష్యం
- తడి,పొడి చెత్తను వేరుచేయని సిబ్బంది
- డంపింగ్ యార్డ్‌ల వద్ద చెత్తను పడేస్తున్న వైనం
- చెత్తను కాల్చివేస్తున్న సిబ్బంది - పట్టించుకోని గ్రామపంచాయతీ కార్యదర్శులు





**కోనరావుపేట,ప్రభాతవార్త:** పల్లెలన్నీ చెత్త రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలనే ప్రభుత్వ లక్ష్యం నీరుగారిపోతోంది. ఇంటి పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకునేలా, చెత్త, చెదారం లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో ఇంటింటికి చెత్త బుట్టలు సైతం పంపిణీ చేసింది. కాని కొద్ది రోజులు మంచిగా పొడి,తడి చెత్తలను వేరు చేసి, చెత్త ట్రాక్టర్లలో తరలించారు. క్రమేణా చెత్త బుట్టాలు మాయం కావడంతో పాటు తడి,పొడి చెత్త వేరుచేయడం ప్రజలు మరిచిపోయారు. దానికి తోడు అధికారులు సైతం వాటి నిర్వహణ పై నిర్లక్ష్యం వహించారు. దీంతో పల్లెల్లో సేకరించిన చెత్త చెదారంను ట్రాక్టర్లలో తరలించి, డంపింగ్ యార్డ్‌లో వేయకుండా దాని పక్కన పడేసి,కాల్చివేస్తున్నారు. ఆ ప్రాంతంలో కాల్చిన చెత్త పోగతో స్థానికులు ఇబ్బందులకు గురవుతున్నారు. ప్రతి రోజు డంపింగ్ యార్డ్‌లో తడి,పొడి చెత్త వేరు చేసేలా పర్యవేక్షించాల్సిన గ్రామ పంచాయతీ కార్యదర్శులు పట్టించుకోవడం లేదు. వాస్తవానికి చెత్తను సెగ్రిగేషన్ షెడ్లకు తరలించి,తడి, పొడి చెత్తగా విభజించి, తడి,చెత్తను కంపోస్టు ఎరువుగా మార్చాలి. పొడి చెత్తలో ప్లాస్టిక్ తదితర సామాగ్రిని విక్రయించగా, వచ్చిన సొమ్మును పంచాయతీ బ్యాంక్ ఖాతాలో జమ చేయాల్సి ఉంటుంది. జిల్లా వ్యాప్తంగా ఇది అమలుకో నోచుకోకపోవడంతో పరిసరాలు దుర్గంధం వెదజల్లుతున్నాయి. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలుండగా, అన్ని పంచాయతీల పరిధిలో డంపింగ్ యార్డ్‌ల నిర్వహణ సక్రమంగా లేకపోవడంతో నిరుపయోగంగా మారాయి. కోనరావుపేట గ్రామంలోని డంపింగ్ యార్డ్‌లో వేయకుండా పక్కనే చెత్తను కాల్చివేస్తున్నారు. కొన్ని నెలలుగా యార్డ్ నిరుపయోగంగా మారడం,దాని పక్కన చెత్తను కాల్చివేస్తున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. కొన్ని గ్రామ పంచాయతీల్లో మూడు,వారం రోజుల వరకు చెత్త ట్రాక్టర్లలో చెత్తను తరలించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ నెల 1న పంచాయతీ పాలకవర్గం పదవీ కాలం ముగియడం, చెత్త ట్రాక్టర్ల నిర్వహణ బాధ్యతను కార్యదర్శులు చూడాల్సి న ఉండగా, వారు పట్టించుకోకపోవడంతోనే చెత్త, చెదారం డంపింగ్ యార్డ్‌ల పక్కన నిర్లక్ష్యంగా పడేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో చెత్తను కాల్చివేస్తున్నారు. ఇలా చేయడం వల్ల ప్రభుత్వం ఆశించిన లక్ష్యం చేరుకోక, కంపోస్టు ఎరువును తయారు చేయడం పూర్తిగా మానేశారు. గతంలో కొన్ని గ్రామ పంచాయతీలు కంపోస్టు ఎరువును తయారు చేసి, రైతులకు విక్రయించిన సంఘటనలు ఉన్నాయి. కాని దానిని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేస్తూ, ప్రజల్లో అవగాహన కల్పిస్తూ, తడి,పొడి చెత్తను వేరు వేరుగా తరలించడంతో పాటు షెడ్లలో విభజించి, ఎరువును తయారు చేయాల్సి న కార్యదర్శులు డంపింగ్ యార్డ్‌ల వైపు కన్నెత్తి చూడడం లేదు. అంతేకాకుండా పాలకవర్గం పదవి కాలం ముగియడంతో కార్యదర్శులు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులను సైతం పట్టించుకోవడం లేదనే ఆరోపణలు స్థానికులు చేస్తున్నారు. పాలకవర్గం ఉన్న సమయంలో వారికి జవాబు తనంగా ఉన్న కార్యదర్శులు ప్రత్యేక అధికారుల పాలన రావడంతో ఇష్టారాజ్యంగా విధులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు మొండుగా వినిపిస్తున్నాయి.ఇప్పటికైనా ఉన్నతాధికారులు చెత్తను శుద్ధి చేసేలా చర్యలు తీసుకోని, గతంలో మాదిరిగా ఇంటింటికి చెత్త బుట్టలను పంపిణీ చేయడంతో పాటు కార్యదర్శుల పనితీరు మెరుగుపడేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా శిరోమణి సంతు రవిదాస్ 647వ జయంతి



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** తన కీర్తనలు, పాటలు, పద్యాలు ద్వారా కుల వివక్షతపై భక్తి ఉద్యమాన్ని చేపట్టి సమాజ మార్పు, సామాజిక మార్పు కోరిన శిరోమణి గురు సంతు రవిదాస్ 647వ జయంతి కార్యక్రమాన్ని ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం, శిరోమణి సంతు గురు రవిదాస్ జయంత్యుత్సవ కమిటీ, తెలంగాణ అంబేద్కర్ భవన నిర్మాణ కమిటీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలో ఆదివారం నిర్వహించారు. మాజీ జడ్పిటిసి, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జిల్లా అధ్యక్షులు లంక సదయ్య అధ్యక్షతన జరిగిన జయంతి కార్యక్రమానికి ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ఉపాధ్యక్షులు, కుర్మపల్లి మాజీ సర్పంచ్ మామిడిపల్లి బాపయ్య, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, సీనియర్‌జర్నలిస్ట్ బొంకూరి మధు, రాష్ట్ర కార్యదర్శి పాల రాజేశం, నాయకులు ఆకునూరి బాలంకూస్, సుల్తానాబాద్ మున్సి పల్ కౌన్సెలర్లు ఊట్ల ప్రదీప్, చింతల రాజు, మాజీ ఎంపిసి చైర్మన్ తిప్పారపు దయాకర్‌తోపాటు పలువురు హాజరై మాట్లాడారు. తన కీర్తనల ద్వారా భక్తి ఉద్యమాన్ని కొనసాగిస్తూ సామాజిక మార్పు తీసుకు వచ్చిన రవిదాస్ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు మంతెన రమేష్‌బాబు, ఈర్ల ప్రవీణ్, జూపాక ఉమా మహేశ్వర్, నాతరి దేవేంద్ర కుమార్, చిలుక రాజేశం, వర్మిల్ల రాజయ్య, ఎనగంటి నాంపల్లి, కాంపల్లి సతీష్, కన్నూరి ప్రభాకర్ తదితరులున్నారు.

# గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

- ఎమ్మెల్యే విజ్జన్న - సిసి రోడ్ల నిర్మాణానికి శంఖుస్థాపన





**ఓదెల, ప్రభాత వార్త:** ఓదెల మండలం గుండ్లపల్లి గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజీఎస్ రూ. 10 లక్షల రూపాయల నిధులతో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనుల కోసం ఆదివారం పెద్దపల్లి శాసన సభ్యులు చింతకుంట విజయ రమణ రావు శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.... తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఆరు గ్యారంటీ పథకాలలో రెండు పథకాలను అమలు చేస్తున్నామని రానున్న రోజులలో మరో రెండు పథకాలు గృహ జ్యోతి కింద 200 యూనిట్ల విద్యుత్, అలాగే 500 గ్యాస్ సిలిండర్ పథకాలను అమలు చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందా అని, గ్రామాలలో మౌళిక వసతుల కొరకు గ్రామాలను అభివృద్ధి చేయడమే తెలంగాణ రాష్ట్ర సిఎం రేవంత్ రెడ్డి లక్ష్యమని ఇందులో భాగంగా ఎంజిఎన్ఆర్ఈజీఎస్ నుండి ప్రతి గ్రామాలలో అభివృద్ధి పనులు చేయటానికి శంఖుస్థాపనలు చేస్తున్నామని ఆదివారం గుండ్లపల్లి గ్రామంలో 10 లక్షల రూపాయలతో సిసి రోడ్ల పనుల నిర్మాణానికి శంఖుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. రానున్న రోజుల్లో గ్రామంలో మరిన్ని అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు పుప్పాల శంకర్, పిట్టల సరిత రవి కుమార్, గోపారపల్లి ఎంపిటిసి గోవు లావణ్య నారాయణ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ శీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు చొప్పరి రాజయ్య, బైరి రవి, పుచ్చకాయల వీరయ్య, పెద్దిరెడ్డి కేశవ రెడ్డి, పెద్దిరెడ్డి మల్లారెడ్డి, పెద్దిరెడ్డి రాజిరెడ్డి, రఘుపతి రెడ్డి, ముక్కిన దామోదర్ రెడ్డి, మల్లారెడ్డి, జక్కిరెడ్డి, మల్లారెడ్డి, అనిల్, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, మహిళలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# చెక్ డ్యాముల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

మొదటి పేజీ తరువాయి..

గత వర్షాకాలంలో కురిసిన భారీ వర్షాల కారణంగా వరదలకు మూలవాగుపై నిర్మించిన చెక్ డ్యాం దగ్గర వరదకు దెబ్బతిన్న పొలాలు భవిష్యత్‌లో మళ్లీ వరద తాకిడికి ఇబ్బంది కాకుండా పర్యవేక్షణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కోనరావుపేట మండలం నిజామాబాద్, మామిడిపల్లి గ్రామాల మధ్యలో నిర్మించిన చెక్ డ్యామ్ దగ్గర మరొకసారి వరద గురికాకుండా కట్టల నిర్మాణం, చెక్ డ్యాం ఎత్తు తగ్గింపు గురించి విచారించి చర్యలు తీసుకోవాల్సిందిగా అధికారులను ఆదేశించారు. అదేవిధంగా వేములవాడ మండలం బొల్లారం, లింగంపల్లి మధ్య నిర్మించిన చెక్ డ్యాం, జయవరం దగ్గర నిర్మించిన చెక్ డ్యాం దగ్గర దెబ్బ తిన్న పొలాలు, కోతకు గురైన పొలాలు తిరిగి యథాస్థితికి తీసుకు రావడానికి గల అంచనాలు రూపొందించడానికి చర్యలు తీసుకోమని అధికారులను ఆదేశించారు. ఇప్పటికైనా పూర్తయిన చెక్ డ్యామ్‌లకు సంబంధించి మరిమడ్ల,నిమ్మపల్లి, కొండాపూర్, వెంకటరావుపేట, మామిడిపల్లి పరిధిలోని నిర్మాణంలో చెక్ డ్యాంలు సంబంధించి భవిష్యత్‌లో వరదలకు ఇబ్బంది కాకుండా నిర్మాణాలను చేపట్టాల్సిందిగా ఆదేశించారు. వేములవాడ పట్టణ పరిధిలో గల మల్లారం ఆనకట్ట నుంచి గుడి చెరువుకు వచ్చే కట్టు కాలువ బుడగ జంగాల కాలనీ వద్ద కాలనీ ముంపు నకు గురవుతున్న విషయాన్ని ప్రస్తావించి, కాలువలో గల పూడిక తీయుట, పై నుంచి వచ్చే వరద మూల వాగులో వెళ్లి కలిసే విధంగా బుడగ జంగాల కాలనీ వద్ద నిర్మాణం చేపటాల్సిందిగా ఆదేశించారు. వర్షాకాలంలో భారీ వర్షాలకు కథలాపూర్, మేడిపల్లి, భీమారం మండలాలో కోతకు గురైనచెరువుల మరమ్మత్తులకు సంబంధించి, వివిధ స్థాయిలో ఉన్న అంచనాలని త్వరితగతిన ఆమోదించి వచ్చే వర్షాకాలంలోపు చెరువుల మరమ్మత్తులను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎస్ఈ శివకుమార్, ఈఈ గంగం శ్రీనివాస్ రెడ్డి, ఈఈ అమరేందర్ రెడ్డి, సంబంధిత క్షేత్ర స్థాయి అధికారులు పాల్గొన్నారు.



## బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర

**జూలపల్లి,ప్రభాతవార్త :** బిజెపి నిర్వహిస్తున్న విజయ సంకల్ప యాత్ర పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని వెంకటరావుపల్లి,కాచాపూర్,కుమ్మరికుంట గ్రామాల నుండి ధర్మపురి నియోజకవర్గంలోకి మొదలు కావడం జరిగింది. పెద్దపల్లి నియోజకవర్గ కుమ్మరికుంట గ్రామంలో కార్యక్రమం ముగింపు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్,జిల్లా అధ్యక్షులు చందుపట్ల సునీల్‌రెడ్డి,యాత్ర ప్రముఖ రావుల రామనాథ్,పార్లమెంట్ కన్వీనర్ వెంకటేష్,చొప్పదండి మాజీ శాసనసభ్యులు బొడిగె శోభ,మండల అధ్యక్షులు కొప్పుల మహేష్ వీరందరూ కలిసి రైతులతో మాట్లాడి మండలంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విజయ సంకల్ప యాత్ర పెద్దపల్లి పార్లమెంట్ కలుపుకొని ప్రతి పార్లమెంట్లో ఉన్న సమస్యలను తెలుసుకొని సమస్యలను పరిష్కార దిశగా రైతులకు అవసరమైన ప్రతి విషయాన్ని అడిగి తెలుసుకుని మూడోసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీని ప్రధాని చేయడానికి ఈ యాత్ర ఎంతగానో దోహదపడుతుందని ప్రతి సమస్యను తెలుసుకొని ప్రధాని నరేంద్ర మోడీ దృష్టికి తీసుకెళ్లాలని ఉద్దేశంతో వెళ్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు మెండే రాజయ్య, గుమ్మడి శంకరయ్య, తానే అశోక్, దాడి లక్ష్మణ్, దాడి రవి, కొమ్ము మహేందర్, అసెంబ్లీ కన్వీనర్ దాడి సంతోష్, పొన్నం వెంకటేష్,చల్ల గోపాల్, ఆవుల రాజు, భూసారపు రవీందర్, కొమ్ము సతీష్, చిలుక తిరుపతి, పాల్గొన్నారు.

